17 వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
సోమవారం | 01 ఏప్రిల్ 2024 | పేజీలు 11

మరింత మంచి కోసం..
## సీఎం జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకుందాం

**మునుపెన్నడూ లేని విధంగా ప్రతి ఇంటికీ లబ్ధి**
**తుడా ఛైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి**



ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

**చంద్రగిరి, మేజర్ న్యూస్**
పల్లెలు అందంగా రూపుదిద్దుకున్నాయి.. ప్రతి గడపలో సంక్షేమ పథకాలతో ఆర్థిక భరోసా లభించింది. ఇదంతా సీఎం జగన్మోహన్ రెడ్డి పాలనలో చోటుచేసుకుంది. మరింత మంచి కోసం మీ బిడ్డ జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం పాకాల మండలం దామల చెరువు, మోగరాల డివిజన్ లలో వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా వ్యవహరించాలని తెలియజేశారు. వైఎస్ఆర్సీపీ పట్ల ప్రజల్లో అత్యంత విశ్వాసం ఉందన్నారు. సీఎం జగన్ పాలన పట్ల అన్ని వర్గాల ప్రజల్లో ఆధరణ నెలకొందన్నారు. గడిచిన 58 నెలల పాలనలో ఊరూర సంక్షేమాభివృద్ధిని అందించారని గుర్తు చేశారు. సచివాలయం, వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రజల చెంతకు పాలనను తీసుకొచ్చారని తెలిపారు.

మిగతా 2 లో

సిద్ధం సభాస్థలిని పరిశీలించిన
## వైయస్సార్సీపి అగ్ర నాయకులు

సభాస్థలాన్ని పరిశీలించిన మంత్రి పెద్దిరెడ్డి ,ఎంపీ గురుమూర్తి,ఎమ్మెల్యే సంజీవయ్య.



సిద్ధం సభాస్థలిని పరిశీలిస్తున్న మంత్రి పెద్ది రెడ్డి తదితరులు



## వరుస చోరీలతో ప్రజలు బేంబేలు

వివరాలు 4లో

# వాలంటీర్లు రాజీనామా చేయాల్సిన అవసరం లేదు

**చిత్తూరు నియోజవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్ వెల్లడి**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న గురజాల జగన్మోహన్ రెడ్డి

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్ న్యూస్**
జగన్ రెడ్డి ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే పెన్షన్ లను నిలిపివేసిందని చిత్తూరు నియోజకవర్గ తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్ విమర్శించారు. ఈ మేరకు ఆదివారం సాయంత్రం టిడిపి , జనసేన , బిజెపి ముఖ్య నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చిత్తూరు నియోజవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్ మోహన్ మాట్లాడారు. మార్చి నెల 30 , 31 తేదీలలో బ్యాంకులకు సెలవులని తెలిసీ ముందే డబ్బులు డ్రా చెయ్యలేదని అన్నారు.పెన్షన్ డబ్బు బినామీ కాంట్రాక్టర్లకు దోచి పెట్టి, వలంటీర్లకు తప్పుడు సమాచారం ఇచ్చి, గౌరవ ఎలక్షన్ కమిషన్ ఇచ్చిన ఆదేశాలు కూడా బేఖాతరు చేస్తూ వాలంటీర్లను వైసిపి ప్రభుత్వ పెద్దలు , నేతలు దుష్ప్రచారం చేయమంటున్నారని ఆయన విమర్శించారు. వాలంటీర్ల వ్యవస్థకు సంబంధించి అప్పట్లోనే చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టారని అయితే చివరి క్షణంలో ప్రభుత్వం మారడంతో ఆ వ్యవస్థను వైసీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు చేరవేసే పనే వాలంటీర్లదని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు

మిగతా 2 లో

ప్రసార మాధ్యమాల్లో ప్రకటనలకు
# ఎం.సి.ఎం.సి అనుమతి తప్పని సరి

**కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి డా.జి.లక్ష్మీశ**



మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీశ

**తిరుపతి మేజర్ న్యూస్** : సాధారణ ఎన్నికలు - 2024 సందర్భంగా ఎన్నికల ప్రవర్తన నియమావళిని అనుసరించి ప్రసార మాధ్య మాల్లో ప్రసారమయ్యే రాజకీయ ప్రచార ప్రకట నలకు ముందస్తు అనుమతి తప్పనిసరి అని కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి డా.జి. లక్ష్మీ శ ఆదివారం మీడియాకు తెలిపారు.భారత ఎన్నికల ంఘం మా ర్గదర్శకాలను అనుసరించి జిల్లా కలెక్టర్ వారి అధ్య క్షతన జిల్లా స్థాయి మీడియా సర్టిఫికేషన్ అండ్ మా నిటరింగ్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింద న్నా రు. ఎలక్ట్రానిక్ మీడియాలో రాజకీయ ప్రచార ప్రక టనలకు ముందస్తు అనుమతి ఇవ్వడంతో పాటు, చెల్లింపు వార్తలను (పెయిడ్ న్యూస్) ఈ కమిటీ ప ర్యవేక్షిస్తుందని, మీడియా ఉల్లంఘనలు కూడా గుర్తి ంచి తగిన చర్యలు తీసుకుంటుందన్నారు. రిజిస్టర్ కాబడిన జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీలు గానీ వారి తరఫున ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులు ఎ లక్ట్రానిక్ మీడియాలో రాజకీయ ప్రచార ప్రకట న లను ప్రసారం చేసేందుకు అనుమతి కోసం నిర్ణీత నమూనాలో మూడు రోజులు ముందుగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. రిజిస్టర్ కానటువంటి రా జకీయ పార్టీలు, ఇతర వ్యక్తులు వారి ప్రకటన ప్రసా రం చేయుటకు ఏడు రోజులు ముందుగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. . దరఖాస్తు అందిన రెండు రోజుల్లోగా జిల్లాస్థాయి ఎంసీఎంసీ కమిటీ సదరు ప్రచార అంశాలు ఎన్నికల ప్రవర్తనా నియమావళికి లోబడి ఉన్నచో అనుమతి మంజూరు చేస్తుందన్నారు.

మిగతా 2 లో

చంద్రగిరిలో
# వైసీపీ కంచుకోటకు బీటలు

**టీడీపీ తీర్థం పుచ్చుకున్న 100 మంది వైకాపా నాయకులు**
**కష్ట కాలంలో పార్టీకి అండగా ఉంటున్న ఎవ్వరిని మర్చిపోను**
**గురువులకు పంగనామాలు పెట్టే చెవిరెడ్డిని నమ్మకండి**
**టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని**



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని

**చంద్రగిరి, మేజర్ న్యూస్**
చంద్రగిరిలో వైసీపీ కంచుకోటకు బీటలు వాలాయి. అగరాల, ఐతేపల్లి, పులిత్తివారిపల్లి, ఎజీ పల్లెలకు సుమారు 100 మంది నేతలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పేశారు. ఆదివారం చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.

మీ గ్రామానికి వచ్చా
## మీ బిడ్డగా నన్ను ఆదరించండి



3లో..

ప్రచారంలో పాల్గొన్న నెలవల విజయశ్రీ

## మీ సేవలు మరువలేనివి

**జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ పటేల్**



3లో..

పోలీసులను సత్కరిస్తున్న జిల్లా ఎస్పీ

చంద్రబాబు, సుధీర్ అవినీతిపై
## దైవం వద్ద ప్రమాణంకు సిద్ధమా



4లో..

విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే



### మరింత మంచి కోసం..
### సీఎం జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకుందాం



అక్క, చెల్లెమ్మల నుంచి విద్యార్థుల వరకు మంచి చేశారని తెలియజేశారు. సీఎం జగన్మోహన్ రెడ్డి ఆశయ సాధనకు ప్రజా నాయకుడు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సంకల్పించారన్నారు. ప్రజలను కుటుంబ సభ్యులుగా భావించిన ఎమ్మెల్యే సేవా కార్యక్రమాలతో వారి గుండెల్లో పదిలంగా నిలిచారని కొనియాడారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడిగా ప్రజాసేవకు అంకితమవుతానని హామీ ఇచ్చారు. మీ ఇంటి బిడ్డగా భావించి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రజలందరూ తమ విలువైన ఓటు హక్కును పోలింగ్ బూత్ కు వచ్చి తప్పక వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి పక్షాలు ప్రజలను భయభ్రాంతులకు గురిచేయాలని చూస్తే వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు అండగా నిలవాలని సూచించారు. మీకు మేము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. గతంలో వెనుకబడిన వర్గాలను బెదిరించి నిర్బంధ పోలింగ్ కు పాల్పడిన సందర్భాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జయదేవ్ నాయుడు, పార్టీ డివిజన్ అధ్యక్షులు నంగా నరేష్ రెడ్డి, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ వల్లివేడు విక్రమ్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు హరిప్రసాద్ రెడ్డి, భాస్కర్ నాయుడు, సింగిల్ విండో ఛైర్మెన్ మునేశ్వర్ రెడ్డి తదితరులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### పార్టీ గుర్తులతో వాహనాలు నడపరాదు

**వాకాడు మేజర్ న్యూస్..**ఎన్నికల నిబంధన మేంకు పార్టీ గుర్తులతో వాహనాలు నడపరాదని వాకాడు ఎస్ఐ పవన్ కుమార్ తెలిపారు. ఆదివారం వాకాడు పంచాయతీ పరిధిలోని గొల్లపాలెం గ్రామంలోని ఎన్నికల ప్రవర్తన నియమాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు సర్టిఫికెట్లు మిస్ అయిన వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు, ముఖ్యంగా వాహనదారులు ఎన్నికల ప్రవత నియమావళి నిబంధనలు గుర్తించుకొని వాహనాలకు పార్టీ గుర్తులతో నడపరాదని తెలియజేశారు, అదే విధంగా వాహనాల్లో అక్రమ గా మద్యం విక్కరించరాదని తెలిపారు, చట్టాన్ని ఎన్నికల కోడ్ను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామాలలో మద్యం బెల్ట్ షాపులు నడప రాదని తెలియజేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి, కానిస్టేబుల్ ఓబులేసు, మహిళా కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు.

# వాలంటీర్లు రాజీనామా చేయాల్సిన అవసరం లేదు

అయితే కొంతమంది మంత్రులు , వైసిపి నేతలు వాలంటీర్లను తమ కార్యకర్తలుగా మార్చుకుంటూ వారి చేత వెట్టిచాకిరి పనులు చేయిస్తున్నారని ఆయన ఆరోపించారు. వైసిపి పెద్దల మాటలు వినని వాలంటీర్లపై లేనిపోని ఫిర్యాదులు చేసి మీ ఉద్యోగాలు తొలగిస్తామని బెదిరించడం ఇతర అక్రమ కేసులు పెడతామని భయాం దోళనకు గురిచేయడం వంటివి మంచి పద్ధతి కాదన్నారు. ఇదివరకే తమ అధినేత నారా చంద్రబాబు నాయుడు సచివాలయ ఉద్యోగులను , వాలంటరీ వ్యవస్థను రద్దు చేయమని ప్రకటించారని , రానున్న రోజుల్లో టిడిపి ప్రభుత్వ హాయంలో వారి ఉద్యోగాలకు మరింత భరోసా కల్పిస్తూ ప్రజల్లో మంచి గుర్తింపు తీసుకు వస్తారని ఆయన అన్నారు. వాలంటీర్లు ఎవరు వైసీపీ నేతలకు కార్పొరేటర్లకు భయపడాల్సిన అవసరం లేదని నిజాయితీగా పనిచేయాలని ఆయన సూచించారు. కొన్నిచోట్ల వాలంటీర్లను బలవంతంగా రాజీనామాలు చేయించి వైసిపి నేతలు వైసిపి కార్యకర్తలుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొంటే నెలకు 20 వేల నుంచి 30 వేల రూపాయల వరకు జీతభత్యాలు ఇస్తామంటూ ఎరవేస్తున్నారని , వైసీపీ నేతల తీరు మారకపోతే ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తామని ఆయన తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వం వస్తే , వలంటీర్లకు మరింత ఉన్నత ఉద్యోగాలిస్తాం, ఎవరూ అధైర్యపడి బెదిరింపులకు లోంగి రాజీనామాలు చేయొద్దని ఈ సందర్భంగా గురజాల జగన్మోహన్ సూచించారు. నారా చంద్రబాబు పై వైసీపీ నేత సజ్జల చేయిస్తున్న దుష్ప్రచారాన్ని కట్టిపెట్టాలని హెచ్చరించారు.

చిత్తూరు నియోజకవర్గం లో కొంతమంది అదే పనిగట్టుకుని టిడిపి జనసేన బిజెపి నేతల మధ్య సఖ్యత లేదని వారిలో సమన్వయం లోపి ం చిందని దుష్ప్రచారం చేయడం సోషల్ మీడియాలో త ప్పుడు సమాచారం ఇవ్వడం మంచి పద్ధతి కాదని ఆయన హెచ్చరించారు. చిత్తూరు నియోజకవర్గంలో ప్రణాళిక బ ద్ధంగా మూడు పార్టీల నేతలు వివిధ ప్రాంతాలలో ఎన్ని కల ప్రచారం నిర్వహిస్తున్నారని తెలుగుదేశం పార్టీ జన సేన బిజెపి పార్టీలో అందరి మధ్య సమన్వయం బా గుందని నేతలు కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పని చేస్తున్నామని తెలిపారు. ప్రజలు సైతం తెలుగుదేశం పార్టీకి విశేష ఆదరణ చూపిస్తున్నారని, రానున్న ఎన్నికల్లో టిడిపి జనసేన బిజెపి పార్టీ అభ్యర్థులు అఖండ మెజా రిటీతో గెలుస్తారని గురజాల జగన్మోహన్, ధీమా వ్యక్తం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, జనసేన నేతలు దయారాం యశ్వంత్ బీజేపీ నేతలు అట్లూరి శ్రీనివాసులు చిట్టిబాబు టిడిపి నేతలు వైవి రాజేశ్వరి , వరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు



# ఎర్రచందనం దుంగలు స్వాధీనం

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:**పెద్దపంజాణి మండలంలోని రాయలపేటలో ఓ ప్రైవేట్ కారులో ఎర్రచందనం దుంగలను పీలేరుకు చెందిన పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు ఓ ప్రైవేటు కారులో అనుమానాస్పదంగా నలుగురు వ్యక్తులు కనిపించడంతో పీలేరు పోలీసులకు అనుమానం వచ్చి వెంబడించారు. ఎర్రచందనం దొంగలతో ఉన్న కారు పోలీసులకు చిక్కకుండా దుండగులు వారి వాహనాన్ని అతివేగంగా నడుపుతూ పీలేరు నుండి పలుదారులలో వస్తుండగా పోలీసులు కూడా వారి వాహనాన్ని సినీ ఫక్కీలో వెంబడించారు. నలుగురు దుండగులు పెద్దపంజాణి మండలం రాయలపేట కూడలిలో వాహనాన్ని వదలి పరారీకి ప్రయత్నించడంతో పోలీసులు చాకచక్యంగా వెంబడించి ఒకరిని అదుపులోకి తీసుకోగా మరో ముగ్గురు పరారీ అయ్యారు. కారులో పరిశీలించగా విలువైన ఎర్రచందనం దుంగలు కనిపించాయి. దీంతో పోలీసులు వాహనాన్ని సీజ్ చేసి నిందితున్ని అదుపులోకి తీసుకుని పీలేరుకు తరలించారు. తిరుపతి సమీపంలోని శేషాచల అడవుల్లో నుండి దుండగులు ఎర్రచందనం దుంగలను ఇతర ప్రాంతాలకు తరలించడానికి ప్రయత్నిస్తుండగా పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి కారులో నిందితున్ని అదుపులోకి తీసుకోవడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# సిద్ధం సభాస్థలిని పరిశీలించిన వైయస్సార్సీపి అగ్ర నాయకులు.

**నాయుడు పేట (మేజర్ న్యూస్) :**తిరుపతి పార్లమెంట్ పరిధి లో "మేమంతా సిద్ధం బస్సుయాత్ర" లో భాగంగా ఏప్రిల్ 04వ తారీఖు న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన నాయుడు పేటలో నిర్వహించనున్నారు. ఈ భారీ బహిరంగ సభ కోసం రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రా మ చంద్రా రెడ్డి, ఎంపీ గురుమూర్తి, స్థానిక శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య,ఆదివారం స్థల పరిశీలన చేయడ జరిగింది. ఈసంద ర్భంగా వారు మాట్లాడుతూ భారీ ఎత్తున నిర్వహిస్తున్న ఈ సభకి ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. నాయకులు కార్య కర్తలు సమన్వయంతో పని చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్డీసీసీబీ చైర్మన్ కామిరెడ్డి సత్య నారాయణ రెడ్డి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కట్టా సుధాకర్ రెడ్డి,శ్రీ చెంగాలమ్మ ఆలయట్రస్ట్ బోర్డుచైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు తంబిరెడ్డి సుబ్రహ్మ ణ్యంరెడ్డి,నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఒట్టూరు కిషోర్ యాదవ్,వైసిపి సీనియర్ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి,ముమ్మడి సుబ్బారావు, ఎన్డీసీసీబీ మాజీ డైరెక్టర్ కలికి మాధవరెడ్డి, నాయుడుపేటమున్సి పల్ వైస్ చైర్మన్ జలదంకి వెంకట కృష్ణారెడ్డి,కౌన్సిలర్ షేక్ షబ్బీర్. తుమ్మూరు మోహన్ రెడ్డి. షేక్ రఫీ. పలువురు వైసీపీ నాయకులు ఉన్నారు.

మొదటిపేజీతరువాయి....

# చంద్రగిరిలో వైసీపీ కంచుకోటకు బీటలు



ఈ సందర్భంగా ఆగరాలలో బహిరంగ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని, జనసేన ఇన్చార్జ్ దేవర మనోహర్, బిజెపి ఇన్చార్జ్ మేడసాని పురుషోత్తం నాయుడులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామ యువత అధ్యక్షుడు అల్తాఫ్ ఆధ్వర్యంలో యువత అతిథులను భారీ గజమాజలతో సత్కరించారు. అనంతరం పులివర్తి నాని మాట్లాడుతూ గతంలో పార్టీలకు అతీతంగా అగరాల వైసీపీ నాయకుల స్థల వివాదంలో తెలుగుదేశం పార్టీ సహాయం చేసిన అంశాన్ని గుర్తు చేశారు. కుల, మత, వర్గ, వర్ణ విభేదాలు లేకుండా అందరికీ సహాయం చేయడం మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సిద్దాంతమని పేర్కొన్నారు. ఆయన నేర్పిన క్రమశిక్షణతో పార్టీ నేతలు కార్యకర్తలు ముందుకుపోతున్నారని వెల్లడించారు. అగరాలలో కొన్ని అరాచక శక్తులు తెలుగుదేశం పార్టీ ప్రచారాన్ని కూడా అడ్డుకోవాలని చూడడం దుర్మార్గపు చర్యగా అభివర్ణించారు. మొదటి సారి గెలిచిన ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి రూలింగ్ లేదని, రెండవ సారి గెలిచిన తర్వాత కనిపించకుండా పోయారని ఆరోపించారు. నిజంగా చంద్రగిరి అభివృద్ధి పై కాస్తంత మమకారం ఉన్న సీఎం జగన్ కు ఆత్మీయుడు కావడంతో పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి ఉండవచ్చున్నారు. అలా కాకుండా సహజ సంపదను మొత్తం దోచేసి ఒంగోలుకు మకాం మార్చాడని దుయ్యబట్టారు. ఆయన గురువులు అని చెప్పుకున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని పార్టీలో నుంచి పంపించేశారని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. విజయసాయి రెడ్డి మాత్రం తప్పించు కున్నాడని పేర్కొన్నారు. గురువుకు పంగనామాలు శీర్షికతో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో వచ్చిన కథనాలు చూస్తే ఆయన బాగోతం అర్థమవుతుందన్నారు. పార్టీలో ఏ ఒక్క నాయకుడు చేతికి పవర్స్ ఇవ్వకుండా నియోజకవర్గంలో అన్ని సామాజిక వర్గాలను అణచివేసిన ఘనత చెవిరెడ్డికే దక్కుతుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీ జెడ్పీటీసీ సర్పంచ్ లు దగ్గర డబ్బులు వసూళ్లు చేసిన ఘనత కూడా ఆయనకే చెల్లిందన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క అవినీతికి పాల్పడినా టవర్ క్లాక్ దగ్గర ప్రశ్నించవచ్చన్నారు. కార్యకర్తలను, ప్రజలను కుటుంబ సభ్యులుగా చూసుకుంటానన్నారు. చంద్రబాబు కల, నా కోరిక కోటపై జెండా ఎగు రవేయడమే నని అన్నారు. గతంలో తెలుగుదేశం పార్టీ తీసుకు వచ్చిన 50 పడకల హాస్పిటల్ తప్ప అభివృద్ధి పనులు ఏం జరగలే దని ఆరోపించారు. అండర్ డ్రైనేజ్ లేదు. మంగాపురం రోడ్డు వెడ ల్పు చేయ లేదు, బస్టాండ్ లేదు. మేజర్ పంచాయతీలో స్మశాన వాటి క లేదని మండిపడ్డారు. అగరాలలో కొందరు ముస్లింలకు ఇళ్లు ఇవ్వ లేదన్నారు. మినీ షాదీమహల్ నిర్మిస్తానని పులివర్తి నాని హామీ ఇచ్చారు. కష్టకాలంలో పార్టీకి అండగా ఉంటున్న ఎవ్వరిని మరచి పోనని వెల్లడించారు. గత వారం నుంచి ఎమ్మెల్యే కుల, మత వర్గాల మధ్య విబేదాలు సృష్టిస్తున్నారని ఆయన ట్రాప్ లో పడ్డొదని హితవు పలికారు.

**వైసీపీని వీడి టీడీపీలో చేరిన నాయకులు...** అగరాల పంచాయతీకి చెందిన ఏ. మణికంఠ, ప్రేమ్ కుమార్, జస్వంత్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, రమేష్, యశ్వంత్ రెడ్డి, రవి, రవిచంద్ర రెడ్డి, నాగభూషణం, సుబ్బు, కిరణ్ కుమార్, ఇర్ఫాన్, బాలు, అబ్దుల్, ఇమ్రాన్, సురేష్, బాలాజీ, మస్తాన్, గణేష్, రాజేష్, కార్తీక్, రాజు, చంగల్ రాయులు, ఎర్రయ్య, చాంద్ బాషా, సైఫుల్ల, భవి, మంజు, లక్ష్మి, అమ్ములు అలాగే ఐతేపల్లి పంచాయతీకి చెందిన డి.గిరి, ప్రసాద్, రంజిత్, గణేష్, వంశీ, మోహన్, సూరి, సన్నీ, జగదీష్, రాజేష్, పురంధర్ యాదవ్ అలాగే ఎ.జీ. పల్లి పంచాయతీకి చెందిన శివ మునికృష్ణ, మునిరత్నం, ధనంజయులు, వెంకటముని, సుబ్రమణ్యం అలాగే పులిత్తివారి పల్లి పంచాయతీ కి చెందిన సురేష్, రాజేష్, గోపి, జగదీష్, లోకేష్, ఉదయ్ శంకర్, శీను, సుబ్బు, శశి, ముత్తు, కోటి, అరవింద్, మోహన్ తదితరులు తెలుగుదేశం పార్టీలో చేరారు.

### ఘనంగా మండల పూజ

**సోమల,మేజర్ న్యూస్:** మండలంలోని గన్నావారిపల్లె శ్రీకోదండ రామస్వామి ఆలయంలో ఆదివారం భక్తిశ్రద్ధలతో మండల పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు మురళి స్వామి ఆ ధ్వర్యంలో ఆలయంలో విశేష పూజలు, హెూమాది కార్యక్రమాలు చేపట్టారు. ఉత్సవమూర్తులకు నదీ జలాలు, పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. పలు రకాల పుష్పాలతో సుందరంగా ముస్తాబు చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.

# ప్రసార మాధ్యమాల్లో ప్రకటనలకు ఎం.సి.ఎం.సి అనుమతి తప్పని సరి

వార్తాపత్రికల్లో పోలింగ్ రోజు, పోలింగ్ కు ముందు రోజు తప్పనిసరిగా ఎంసీఎంసీ నుండి అనుమతి పొందిన తరువాతనే ప్రకటన ప్రచురించాల్సి ఉంటుందన్నారు. ఎలక్ట్రానిక్ మీడియా పరిధిలోకి అన్ని రకాల టెలివిజన్ ఛానళ్లు, కేబుల్ నెట్వర్క్ లు, డిజిటల్ డిస్ప్లే లు, మొబైల్ నెట్ వర్క్ ల ద్వారా ఎస్ఎంఎస్, వాయిస్ మెసేజ్ లు వస్తాయని, అలాగే సామాజిక మాధ్యమాలైన (సోషల్ మీడియా) ఫేస్ బుక్, ట్విట్టర్, యూట్యూబ్, ఇన్ స్టాగ్రామ్, వాట్సాప్, గూగుల్ వెబ్ సైట్స్ కూడా ఎలక్ట్రానిక్ మీడియా పరిధిలోకి వస్తాయని తెలిపారు. అలాగే సినిమా హాళ్లలోనూ, ప్రైవేట్ ఎఫ్ఎం రేడియోలలో, ఎలక్ట్రానిక్ పత్రికలలోను, ప్రసారమయ్యే, ప్రచురితమయ్యే రాజకీయ ప్రచార ప్రకటనలు కూడా తప్పనిసరిగా ముందస్తు ధృవీకరణ పొందాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులు టీవి, కేబుల్ టీవి, రేడియో, డిజిటల్ స్క్రీన్స్, వాహనాలలో ప్రచార ప్రకటనలకు ముందస్తుగా మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎం.సి.ఎం.సి.) టెలికాస్ట్ సర్టిఫికెట్ పొందిన తర్వాతనే ప్రచారం చేపట్టాల్సి వుంటుందని, పోటీలో వున్న అభ్యర్థులు లేదా పార్టీలు తాము ఎందులో ప్రకటనలు ఇవ్వదలచుకున్నారో ఆమేరకు సి.డి.లో వీడియో/ఆడియో రికార్డు చేసుకుని ప్రకటన టైటిల్, ప్రకటన తయారుకు అయిన ఖర్చు, ప్రకటనలు ఇవ్వడానికి అయ్యే ఖర్చు వంటివి సూచిస్తూ ధరఖాస్తును టెలికాస్ట్ సర్టిఫికేట్ కోసం కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ కంట్రోల్ రూం నందు రెండు సెట్లు ఎలక్ట్రానిక్ ఫార్మాట్ కంటెంట్ మరియు ట్రాన్స్క్రిప్ట్ అటేస్టేషన్ తో ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. వాటిని జిల్లా ఎన్నికల అధికారి అధ్యక్షతన ఎం.సి.ఎం.సి. కమిటీ పరిశీలించి టెలికాస్ట్ సర్టిఫికేట్ మంజూరు చేస్తుందని తెలిపారు. టెలికాస్ట్ సర్టిఫికేట్ పొందిన తరువాత మాత్రమే టీవి/కేబుల్/రేడియో/ ప్రచార వాహనాల్లో ప్రకటనలు ఇవ్వాల్సి వుంటుందని, టెలికాస్ట్ సర్టిఫికేట్ లేని ఎన్నికల ప్రకటనలు ఎవ్వరూ ప్రదర్శించరాదన్నారు. అనుమతి పొందిన ఆర్డర్ నంబర్ ను సంబంధిత ప్రకటనపై తప్పక సూచించాల్సి ఉంటుందన్నారు. ఈ విషయాన్ని అన్ని ప్రసార మాధ్యమాలు గమనించాలని సూచించారు. ఎంసీఎంసీ అనుమతి లేకుండా చేసే ప్రసారాలు, ప్రకటనలు ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలుగా పరిగ ణించి, భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు తగిన చర్యలు చేపట్టడం జరుగు తుందని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. ఎంసిఎంసి ధ్రువీకరణ లేకుండా ఎవరైనా ప్రకటనలు ఇస్తే ఎన్నికల సంఘం మార్గదర్శకాల నిబంధనల మేరకు సదరు ప్రకట నకు అయ్యే ఖర్చును సంబంధిత అభ్యర్థి ఖాతాలోజమ చేయబడుతుందని తెలిపారు.

# మీ సేవలు మరువలేనివి

## పదవీ విరమణ పొందిన పోలీసులకు జిల్లా ఎస్పీ సత్కారం



పోలీసులను సత్కరిస్తున్న ఎస్పీ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**అంకిత భావంతో నిరంతరం విధులు నిర్వహించిన పోలీసు సేవలు మరువలేనివని జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ అన్నారు. పదవి విరమణ పొందిన అధికారుల సన్మాన సభ ఆదివారం పోలీస్ అతిథి గృహంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖకు ఇన్నాళ్ళు మీరు చేసిన సేవలు అమోగంఅని అందరు తమకు ఇచ్చిన విధులను అంకితభావంతో నిర్వహించారని కొనియాడారు. పదవి విరమణ పొందిన పోలీసులకు జీవితంలో ఉద్యోగం, పదవి విరమణ సాదారణమని చెప్పారు. పదవి విరమణ పొందిన అధికారులు ఆకరి రోజు కూడా తన ఉద్యోగ ధర్మాన్ని, కర్తవ్యాన్ని నిర్వహించడం ఒక్క పోలీస్ కే సాధ్యమన్నారు. ఉద్యోగ విషయంలో పోలీస్ వ్యవస్థకు సేవలు అందించిన మీకు ఈ డిపార్టుమెంటు తప్పకుండా రుణపడి వుంటుందన్నారు. పదవి విరమణ పొందిన తరువాత అయినా బంధాలు, అనుభందాలకు దగ్గరై మీ కుటుంబ సభ్యులతో కలసి మిగిలిన జీవితాన్ని సుఖ సంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. పదవి విరమణ తర్వాత మీకు ఏదైనా సమస్యలు వస్తే పోలీస్ డిపార్టుమెంటు తలుపులు ఎప్పుడూ తెరిచే వుంటుందని మీ సమస్యలను పరిష్కరించడంలో పోలీస్ శాఖ ముందు వుంటుందని తెలిపారు. పిల్లలు తల్లిదండ్రులు పడే కష్టాన్ని గుర్తించి వారి ఆశయాలను మీ ఆశయాలుగా చేసుకుని వారి కళ్ళల్లో ఆనందాన్ని నింపాలని ఆకాంక్షిం చారు. క్రమశిక్షణతో బాధ్యతగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. నేటి నుండి మీరందరూ కుటుంబ సభ్యులతో సంతోషంగా మీ శేష జీవితాన్ని గడపాలని, పిల్లలు తమ తల్లిదండ్రులను పదవి విరమణ తర్వాత బాగా చూసుకోవాలని, గతంలో కోల్పోయిన ఆనందాలను తిరిగి పొందాలని ఆకాంక్షిం చారు. అనంతరం పదవి విరమణ పొందిన ఏ ఆర్ ఎస్ఐ ఎన్.తులసీదాస్, హెడ్ కానిస్టేబుళ్లు జి.భాస్కర్ నాయుడు,టీ.బాలసుబ్రమణ్యం రెడ్డి లను వారి కుటుంబ సభ్యుల సమీక్షంలో జిల్లా ఎస్పీ ఘనంగా సత్కరించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు. అదనపు ఎస్పీ పరిపాలన వెంకటరావు, ఎస్బి సీ.ఐ శ్రీనివాసులు, ఎస్వియూ సిఐ మురళి మోహన్ రావు, వెల్ఫేర్ ఆర్ఐ.రమణ రెడ్డి, పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు, వారి కుటుంబ సభ్యులు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు సోమశేఖర్ రెడ్డి, శంకర్ రెడ్డి, జిల్లా పోలీసు అధికారులు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## పి.వీ.ఆర్ కుటుంబ సభ్యులతో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి మంతనాలు



పీవీఆర్ కుటుంబ సభ్యులను కలిసిన ఎమ్మెల్యే

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూధన రెడ్డి ఆదివారం పి వి.ఆర్ కుటుంబ సభ్యులతో ఏన్నికల ప్రచారంలో భాగంగా సమావేశం అయ్యారు. ఈ ఎన్నికల్లో పట్టణంలో అధిక ప్రజాదరణ వున్న పి.వి.ఆర్ కుటుంబ సహకారం అవసరం అని ఆయన అన్నారు. ఈ ఎన్నికల్లో నా విజయానికి మీ పూర్తి సహకారం అవసరం అని తెలిపారు. దీనికి స్పందించిన పి.వి.ఆర్ కుటుంబ సభ్యులు మరియు జనార్ధన్ రావు జె.మాట్లాడుతూ మా సహకారం వుంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పివిఆర్ కుటుంబ సభ్యులు జనార్ధన్ రావ్ జె. పవార్, పరమేశ్వర్ రావ్.వి పవార్, రాజారాం వి.పవార్, సిద్దు జె. పవార్, శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, టౌన్ బ్యాంక్ చైర్మన్ శెట్టిపల్లి సురేష్, నరసింహులు (నందా మెడికల్), జి.వి రమణమూర్తి (స్వామి) టౌన్ బ్యాంక్ డైరెక్టర్ అర్కాట్ శేఖర్, పట్టాన్ ఫరీద్,రత్నం రెడ్డి, లోకేష్ యాదవ్, కొల్లూరి హరి నాయుడు తదితరులుతదితరులు పాల్గొన్నారు.

## నవోదయాలో సీటు సాధించిన గంధం జాను



**తొట్టంబేడు,మేజర్‌న్యూస్:** తొట్టంబేడు మండలం లింగమనా యుడుపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న గంధం సురేష్ భూల క్ష్మిల కుమార్తె గంధం జాను జవహర్ నవోదయ వి ద్యాలయానికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానో పా ధ్యాయులు రాంబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేల మంది పోటీపడ్డ పరీక్షలో తమ విద్యార్థి విజయం సాధించడం ఆనందంగా ఉందని చెప్పారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థాయిలో నిలవాలని ఆకాంక్షించారు. న వోదయ సీటు సాధించిన జానునిను ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు, గ్రామ స్థులు అభినందించారు.

## కె.సీ మల్టీ స్పెషాలిటీ అస్పత్రిలో విజయవంతంగా మోకాలి మార్పిడి శస్త్రచికిత్స

**కుప్పం, మేజర్‌న్యూస్**

కుప్పం పట్టణంలోని, బైపాస్ రో డ్డు, కమతమూరు క్రాస్‌లో ఉన్న కె.సీ మల్టీ స్పెషాలిటీ అస్పత్రిలో ఆదివారం నిర్వహించిన మోకాలి మార్పిడి శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించినట్లు కే.సి హా స్పిటల్ ఛైర్మన్ డాక్టర్ మంజునాథ్ తెలిపారు.ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ 69 ఏళ్ల మహిళ మోకాలి నొప్పితో బాధపడతూ బయట ఎక్కడెక్కడో హాస్పిటల్స్ లో చూపించి ఎక్కడా బాగ కాకపోవడంతో ఆమె కే.సి ఆస్పత్రిని సంప్రదించింది అని తెలిపారు. ఆమెకు మో కాలి మార్పిడి శస్త్రచికిత్స ను విజయవంతమైంది అని డాక్టర్ మంజునాథ్ ఆర్థోపెడిక్ సర్జన్ తెలిపేరు. 65 ఏళ్ల పై బడిన వృద్ధులకు మంచి డిస్కౌంట్ తో తక్కు వ కర్చుతో ఈ శస్త్రచికిత్స ను నిర్వహించడం జరుగు తుందని కేసీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్లు డాక్టర్ చైతన్య, డాక్టర్ బాలాజీ లు తెలిపారు.

## ఏప్రిల్ 2వ తేదీ విఐపి బ్రేక్ దర్శనం రద్దు

**తిరుమల, మేజర్‌న్యూస్**..తిరుమల శ్రీవారి ఆలయం లో ఏప్రిల్ 2న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఏప్రిల్ 2వ తేదీన విఐపి బ్రేక్ దర్శనాలను టీటీడీ రద్దు చేసింది. కావున భక్తులు ఈ విషయాన్ని గమనించి సహకరించవ లసి ందిగా టీటీడీ విజ్ఞప్తి చేస్తోంది.

## సర్పంచ్ తండ్రితో పాటు పలువురు టిడిపిలో చేరిక

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్**:మండలంలోని యనమల మంద సర్పంచ్ కార్తీకరెడ్డి తండ్రి త్రిమూర్తి రెడ్డి తో పాటు పలువురు ఆదివారం జీడి నెల్లూరు టిడిపి అభ్యర్థి డాక్టర్ థామస్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. యనమల మంద గ్రామంలో మన ఇంటికి మన థామస్ కార్యక్రమం జరిగింది. కా ర్యక్రమంలో పలువురు థామస్ సమక్షంలో తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పుకుని పార్టీలో చేరారు. ఎన్నారై కోఆర్డినేటర్ గురుసాల కిషన్ చంద్, మండల అధ్యక్షుడు కామసాని లోకనాథ్ రెడ్డి, పాల్గొన్నారు.

# మీ గ్రామానికి వచ్చా మీ బిడ్డగా నన్ను ఆదరించండి

## ఓటు వేసి నన్ను గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తా- నెలవల విజయశ్రీ



ప్రచారంలో పాల్గొన్న నెలవల విజయశ్రీ

**దొరవారిసత్రం మేజర్ న్యూస్:**–మీ గ్రామానికి వచ్చా మీ బిడ్డగా ఆదరించండి నాకు ఓటు వేసి నన్ను గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తానంటూ బిజెపి, జనసేన, తెలుగుదేశం పార్టీ, కూటమిగా బలపరిచిన సూళ్లూ రుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి నెలవల విజయశ్రీ అన్నారు ఆమె ఆదివారం దొరవారిసత్రం మండల పరిధిలోని కుప్పారెడ్డిపాలెం, దొరవారిసత్రం, ఏకొల్లు, పాలెంపాడు, వేణుంబాకం, మొదలగు గ్రామాలలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించి తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి తనను అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రతి ఒక్కరి కోరారు ఈ సందర్భంగా విజయశ్రీ మాట్లాడుతూ, 40 రోజులపాటు నాకోసం కష్టపడి నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించండి ఐదు సంవత్సరాలు మీ సమస్యను తెలుసుకొని మీ సంస్థ పరిష్కారం కోసం కృషి చేస్తాను మీకు అందుబాటులో ఉండి అభివృద్ధి బాటలో మన గ్రామాన్ని నడిపించుకుందాం అని అన్నారు అనంతరం సూళూరుపేట నియోజకవర్గం ఇన్చార్జి నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి చేసుకోవాలని అన్నారు సూళ్లూరుపేట నియోజకవర్గం అభ్యర్థిగా విజయశ్రీ కి ఓటు వేసి అత్యధిక మెజార్టీ గెలిపించాలని కోరారు తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వేనాటి సతీష్ రెడ్డి మాట్లాడుతూ, వైసీపీ పాలనలో అభివృద్ధి కరువైనది ఈ గ్రామాలలో తెలుగుదేశం పాలనలో చేసిన అభివృద్ధి తప్ప గంప మట్టి కూడా వేసిన దాఖలు లవు విజయశ్రీ ఓటు వేసి గెలిపించి చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రి చేసుకుందాం మన గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపించుకుందాం అంటూ పిలుపునిచ్చాడు ఈ కార్యక్రమంలో. పార్టీ మండల అధ్యక్షులు వేమసాని శ్రీనివాసులు నాయుడు ఉప అధ్యక్షులు మనోహర్ రెడ్డి మాజీ జెడ్పిటిసి ఇట్లగుంట రత్నయ్య శ్రీహరి రెడ్డి ఎస్సీ సెల్ అధ్యక్షులు జకరయ్య మండల బీసీ సెల్ అధ్యక్షులు రమణయ్య యాదవ్ మైనార్టీ అధ్యక్షులు షబ్బీర్ ఏ కోళ్లు మాజీ సర్పంచి యాగాని కృష్ణమూర్తి, మాజీ ఎంపీటీసీ ఉదయ్ కుమార్,నాయకులు గోపాల్ రెడ్డి వంకా సుధాకర్ యాదవ్, సమ్మన్ రమణయ్య యాదవ్ సన్నారెడ్డి శ్రీనివాసరెడ్డి, యాగాని ఆదిముని, రవి నాయుడు, రాధాకృష్ణ నాయుడు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అవ్వతాతలపై చంద్రబాబు పగ,

# ఎన్నికల కమిషన్ తన నిర్ణయాన్ని పున సమీక్షించాలి

### శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు వాలంటీర్ల విధులు నిర్వహించకుండా జిత్తుల మారిన నక్కలా చంద్రబాబు అడ్డుకొని అవ్వ తాతలకు, వికలాంగులకు, సంక్షేమ పథకాల లబ్ధిదారు లకు తీరని ద్రోహం చేశారని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి పత్రిక విలేకరుల సమావేశం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చంద్రబాబు నాయుడు, నిమ్మగడ్డ రమేష్ ద్వారా ఎలక్షన్ కమిషన్కు లేక రాయించి వాలంటీర్ల సేవలు నిలిపివేయించిన దరిద్రుడు అన్నారు. ప్రజలకు మేలు చేసే ఏ కార్యక్రమమైనా చంద్రబాబుకు ద్వేషమే అని ఎవరైనా ఏడుస్తుంటే చంద్రబాబు ఆనందిస్తాడని.. ప్రజల సంతో షంగా ఉంటే చంద్రబాబు తట్టుకోలేడని మండిపడ్డా రు .వాలంటీర్లు రాకపోవడంతో ఎండలో గంటలు తరబడి క్యూలైన్లలో నిలబడి పెన్షన్ తీసుకునే అవ్వ తాతలు సొ మ్మసిల్లి పడిపోతే చంద్రబాబు సంతోషమని మండిప డ్డా రు. అవ్వ తాతల ఉసురు చంద్రబాబుకు కచ్చితంగా తగులుతుందని, ఈ రెండు నెలలు పెన్షన్లు అందకుండా చేశామని చంద్రబాబు పండగ చేసుకుంటున్నారన్నారు. పెన్షన్ల పంపిణీ అంశంపై ఎన్నికల కమిషన్ పునరాలోచించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థా నం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, రాష్ట్ర ఆర్టీసీ వైస్ చైర్మన్ మిద్దెల హరి, గుమ్మడి బాలకృష్ణయ్య, ఉన్నం వాసు నాయుడు, చిట్టివేలు జయ గోపాల్,కునాటి ర మణయ్య యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మధు రెడ్డి, దాము,ఆర్కాట్ శంకర్,పసల సుమతి, సుందర్ రామి రెడ్డి,గంగి రెడ్డి, చందమామల కోటయ్య, శ్రీరాములు, అమ్మపాలెం చిట్టి, గాడిపాకుల కిరణ్ పాల్గొన్నారు.

# బడుగుల సంక్షేమానికి పెద్దపీట

### వైసీపీ మండల కన్వీనర్ గంగాధరం



ప్రచారం చేస్తున్న మండల కన్వీనర్ గంగాధరం

**సోమల, మేజర్‌న్యూస్**:వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం పేద, బడుగు,బలహీన వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేసిందని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గంగాధరం, మాజీ సర్పంచ్ బషీర్ అన్నారు. ఆదివారం మండలంలోని పెద్ద ఉప్పరపల్లెలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వంలో బడుగు,బలహీన వర్గాల ప్రజలకు కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే వినియోగించుకుందన్నారు.అయితే సీఎం జగనన్న పేదల సంక్షేమానికి వివిధ సంక్షేమ పథకాలు అమలు చేసి అన్ని వర్గాలకు న్యాయం చేశారని చెప్పారు. రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం జగనన్నతో సాధ్యమన్నారు.అనంతరం ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో ప్రతి కుటుంబానికి అందజేసిన లబ్దిని వివరిస్తూ రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డిలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.కార్యక్రమంలో పార్టీ మండల మైనారిటీ అధ్యక్షుడు మస్తాన్ వలీ, సింగిల్ విండో వైస్ చైర్మన్ గణపతి, మాజీ ఎంపీటీసీ జిలానీ, నేతలు అంజాద్,రత్న యాదవ్, అబ్రర్,మహబూబ్ బాషా,ఇమ్రాన్,అర్షద్ తదితరులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ పూర్ణచంద్రరావు సస్పెండ్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్**

ఓ క్రిమినల్ కేసులో ప్రమేయం ఉన్న కానిస్టేబుల్ పూర్ణచంద్రరావు ను జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ సస్పెండ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈనెల 29వ తేదీన చిత్తూరు జిల్లా కార్వేటినగరం పోలీస్ స్టేషన్ పరిధిలోని కొల్లగుంట గ్రామపంచాయతీ మామిడి తోటలో కొంతమందితో కలిసి జూదం ఆడుతూ కార్వేటినగరం పోలీసులకు పట్టుబడడంతో కేసు నమోదు చేసి జూదం ఆడిన వారందరినీ పోలీసులు అరెస్టు చేశారు. క్రమశిక్షణ చర్యల్లో భాగంగా కానిస్టేబుల్ పూర్ణచంద్రరావుపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటూ ఆదివారం కానిస్టేబుల్ ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులిచ్చారు.

# చంద్రబాబు, సుధీర్ అవినీతిపై దైవం వద్ద ప్రమాణంకు సిద్ధమా

## నేను సిద్ధం ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డి నిరంతరం హైదరాబాదులో ఉండే నిన్ను ప్రజలు కలవాలంటే ఫ్లైట్ ఎక్కాలనీ, అదే నిత్యం శ్రీకాళహస్తిలో ఉండే నన్ను కలవాలంటే ఆటో చాలంటూ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కూటమి అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని ఉద్దేశించి ఘాటు విమర్శలు చేశారు. అవినీతిపై ఆవాకులు చవాకులు పేలుతున్న చంద్రబాబు నాయుడు, సుధీర్ రెడ్డి వాటి నిరూపణకు దైవం వద్ద ప్రమాణం చేసేందుకు సిద్ధమా..? అంటూ సవాల్ విసిరారు. శ్రీకాళహస్తి వైసిపి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆదివారం మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. శనివారం జరిగిన ప్రజాగళం రోడ్ షోలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలను ఉద్దేశించి మాట్లాడిన తీరు హాస్యాస్పదమన్నారు. ఆయన వయసుకు తగ్గ మాటలు కాదని విమర్శించారు. ఎర్రచందనం, ఇసుక, మద్యంలో మాఫియా కింగ్ సుధీర్ రెడ్డిని పక్కన పెట్టుకొని నా పైన విమర్శలు చేయడం సిగ్గుచేటు అన్నారు. చంద్రబాబు ప్రజాగళం రోడ్ షోకు కనీసం 4 వేల మంది జనాలు రాలేదనీ, ఒక సాధారణ ఎమ్మెల్యే అయినా నా పుట్టినరోజుకు 70 వేల మంది అభిమానులు తరలి వచ్చారని గుర్తు చేశారు. మీది పెత్తందార్ల పార్టీ అయితే మాది ప్రజల పార్టీ అనీ, ఆ ప్రజా బలంతోనే రానున్న ఎన్నికల్లో గెలవబోతున్నామని జోష్యం చెప్పారు. బొజ్జల కుటుంబ పాలన వల్లే స్కిట్ మూతపడిందనీ, అర్హత లేని వారికి సైతం కాసులకు కక్కుర్తి పడి ఉద్యోగాలిచ్చేయడంతో కనీసం జీతాలు చెల్లించలేని స్థితిలో అది మూతపడిందని వివరించారు. ఎస్ఎస్ కెనాల్ పను ల్లో బొజ్జల కుటుంబం రూ.7 కోట్లు కమిషన్ అడగ దం తో ఆ పనులకు బ్రేకులు పడ్డాయని వివరించారు. ఆల యంలో అవినీతిపై చంద్రబాబు మాట్లాడారనీ, శివయ్య గుడి నుంచి బంగారం, వెండి దోచుకెళ్ళింది బొజ్జల కు టుంబం కాదా అంటూ ఆరోపించారు. తమ హయాంలో పాలక మండలి ద్వారా 33 అనుబంధ ఆలయాలను ఆ ధునీకరించి కుంభాభిషేకాలు నిర్వహించామనీ, అందులో ఒకటి సుధీర్ రెడ్డి స్వగ్రామమైన ఊరందూరు కూడా ఉ ందని తెలిపారు. నా ఒత్తిడి వల్ల లాంకో పరిశ్రమ 15 రో జులు మూతపడిందని ఆరోపించిన చంద్రబాబు, ఆ ఆ రోపణలు నిరూపిస్తే తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానన్నారు. మరి నిరూపించలేకుంటే చంద్రబాబు తన పదవికి రాజీనామా చేస్తారా అంటూ సవాల్ విసిరారు. నిత్యం హైదరాబా దులో ఉండే సుధీర్ రెడ్డి నాన్ లోకల్ అనీ, నిరంతరం ప్రజల్లో ఉండే తాను లోకల్ అని చెప్పు కొచ్చారు. ఐదేళ్లలో తాను చేసిన అభివృద్ధిపై, 30 ఏళ్లలో బొజ్జల చేసిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. ఇకనైనా చంద్రబాబు, లోకేష్, సుధీర్ నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలనీ, లేకుంటే రా నున్న ఎన్నికల్లో ప్రజలే గట్టి గుణపాఠం చెబుతారని హె చ్చరించారు. ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ మిద్దెల హరి, ఆలయ పాలక మండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివా సులు, ఉన్నం వాసుదేవ నాయుడు, గుమ్మడి బాలకృష్ణయ్య, జయ గోపాల్, పసల సుమతి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన



మాట్లాడుతున్న బిఆర్‌డి హాస్పిటల్ సిబ్బంది

**కుప్పం, మేజర్‌న్యూస్:** లయన్స్ క్లబ్ అఫ్ కుప్పం వారియర్స్ చే ఉచిత గుండె వైద్య శిబిరం విజయవంతం అయినట్లు లయన్స్ క్లబ్ జోన్ ఛైర్పర్సన్ మహేష్ తెలిపారు. ఆదివారం జలపా నారాయణ హృదయాలయ, కోలార్‌చే బిఆర్‌డి హాస్పిటల్, కుప్పం పట్టణంలోనీ బి.ఆర్.డి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి నం దు ఉచిత గుండె వైద్య శిబిరంను నిర్వహించారు. ఈ సంద ర్భంగా లయన్స్ క్లబ్ జోన్ ఛైర్పర్సన్ మహేష్ మాట్లాడుతూ ప్రస్తుత జీవన శైలి వలన గుండెకు సంబందించిన సమస్యలు ఎక్కువ వునందున దానిని ప్రాథమిక దశలోనే గుర్తించి తగిన చికిత్స అందించాలనే ఉదేశంతో ప్రతీనెలా ఆఖరి ఆదివారం ఈ ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని చెప్పారు.అదే విదంగా లయన్స్ క్లబ్ అఫ్ కుప్పం వారియర్స్ ప్రెసిడెంట్ సత్యేంద్ర శేఖర్ మాట్లాడుతూ ఈ రోజు 80 మందిదికి చికిత్స నిర్వహించి, 8 మందికి ఉచిత శస్త్ర చికిత్సకు సిఫారసు చేయడం జరిగిందని చెప్పారు. సెక్రటరీ సెల్వం మాట్లాడుతూ ఈ గుండె వైద్య శిబిరానికి సహకరించిన బి ఆర్ డి హాస్పిటల్ అదినేత డాక్టర్ సురేష్ బాబుకి ధన్యవాదాలు తెలియజేసారు. లయన్స్ క్లబ్ సభ్యులు సెంథిల్ కుమార్, చరణ్, లెనిన్, డాక్టర్ కిరణ్ కుమార్, వెంకట్ రామ్ రెడ్డి,లియో అమిగోస్ కుప్పం డిగ్రీ కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆరూరులో జోరుగా వైసీపీ ప్రచారం



ప్రచారంలో పాల్గొన్న వైకాపా నేతలు

**సత్యవేడు, మేజర్‌న్యూస్:**తిరుపతి జిల్లా,సత్యవేడు నియోజకవర్గం,మండలం, ఆరూరు పంచాయతీ,ఆరూరు కండ్రిగ గ్రామంలో వైఎస్సార్సీపీ సత్యవేడు ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నా రు. ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రం అందించి, ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి, జగన్ మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రి ని చేయాలని, సత్యవేడు ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా గురుమూర్తిని గెలిపించాలని నూకతోటి రాజేష్ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ బొప్పన తిలక్ బాబు, సత్యవేడు మండలం వైసీపీ కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ బీరేంద్ర రాజు,కూరపాటి చంద్రశేఖర్ రెడ్డి, బొప్పన సోమశేఖర్, సత్యవేడు సర్పంచ్ భర్త రమేష్,దామోదర్ రెడ్డి,బిఎన్కే -ఏఎంసి వైస్ చైర్మన్ సుబ్రహ్మణ్యంరెడ్డి,చెంగం బాక్కం మాజీ సర్పంచ్ మునికృష్ణయ్య,రవి,కే నాగరాజు, సురాజ్ ఆనంద్ తదితరులు ,వైసీపీ అభిమానులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## సిద్ధ ఆయుర్వేద ఉచిత వైద్య శిబిరం



చికిత్సలు నిర్వహిస్తున్న దృశ్యం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**అంతరించిపోతున్న ప్రాచీన సిద్ధ ఆయుర్వేదన్ని తిరిగి ప్రజలకు అందించా లన్న సంకల్పంతో సేవాభారత్ స్వచ్ఛంద సంస్థ, కేశవ సేవా సంయుక్త ఆధ్వర్యంలో సిద్ధ ఆయుర్వేద యోగ ఉచిత వైద్య శిబిరాన్ని ఆదివారం రైల్వే కాలనీలోని సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో ఏర్పాటు చేశారు. ఈ ఆయుర్వేద వైద్య శిబిరానికి కేరళ రాష్ట్రం సిద్ధ ఆయుర్వేద రైతులకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో వైద్యులచే వెన్నునొప్పి, మోకాళ్ళ, మెడ, భుజాల, కీళ్ల నొప్పులతో పాటు పక్షవాతం, కడుపునొప్పి, గ్యాస్ ప్రాబ్లం, వినికిడి లోపం తదితర ఆరోగ్య సమస్యలకు వైద్యాన్ని అందించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో సుమారు 250 మంది ఆయుర్వేద వైద్య సేవలు పొందారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ 5 నెలలపాటు ప్రతి నెల చివరి ఆదివారం సరస్వతి శిశు మందిర్ పాఠశాల నందు సిద్ధ ఆయుర్వేద యోగ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని దీనిని నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. చరకుడు రచించిన ఆయుర్వేద వైద్య గ్రంథంలో కూడా సిద్ధ వైద్యం గురించి వివరించబడి ఉన్నదని అలాంటి ప్రాచీన వైద్యం ద్వారా ప్రజలు అన్ని రోగాలు నయం చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సేవా భారతి సమితి సభ్యులు మునిరత్నం, కీర్తి వెంకయ్య, చంద్రారెడ్డి, హేమంత్ కుమార్, రాయలసీమ రంగస్థలం చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి, సుబ్రహ్మణ్యం రెడ్డి, కిరణ్, రాజశేఖరరెడ్డి, మునికృష్ణ యాదవ్ పాల్గొన్నారు

## రెండున్నర ఎకరా మామిడి తోట దగ్ధం

### నాలుగు లక్షల పైగా ఆస్తి నష్టం అంటూ రైతు ఆవేదన



కాలిపోయిన మామిడితోట

**పెనుమూరు, మేజర్‌న్యూస్**:మండలంలో సుమారు రెండున్నర ఎకరాల మామిడి తోట దద్ధమైన సంఘటన శనివారం మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు రైతుల కథనం మేరకు విరాళాలు ఉన్నాయి. పెనుమూరు మండలం చిన్నమ్మ రెడ్డి కండ్రిగ గ్రామానికి చెందిన కృష్ణారెడ్డి కుమారులు ఉదయ్ చంద్రారెడ్డి చెందిన రెండున్నర ఎకరాలు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మామిడి 200 చెట్లను బాగు చేస్తున్నాడు. దీనిలో భాగంగా గత సంవత్సరంలోని ఈ మామిడి చెట్లకు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పైపులు ఏర్పాటు చేశారు. అయితే వారం మధ్యాహ్నం ప్రాంతంలో గుర్తు తెలియని ఆకతాయిలు మడి చెట్లు కంచెకు నిప్పు పెట్టడంతో అగ్గి చెలరేగి తోటను అలుముకోవడంతో సుమారు 200 చెట్లు పైగా అగ్నికి యాహుతయ్యాయి. మామిడి చెట్ల పెంపకం కోసం సుమారు మూడు లక్షల పైగా పెట్టుబడి వెచ్చించడం జరిగిందని అయితే ఇలా మామిడి తోట అగ్నికి ఆహుతి కవడంతో ఆందోళనకి గుంయ్యాడు. ఈ విషయమై స్థానిక రెవెన్యూ అధికారి దృష్టి కూడా తీసుకెళ్లడం జరిగింది అని తెలిపారు. ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలంటూ రైతు వేడుకుంటున్నాడు.

## పోలీసుల వైఫల్యంతో వరుస దొంగతనాలు



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:**రామచంద్రపురం మండ లం నేత్త కుప్పం గ్రామంలో గత రెండు నెలలుగా వరుస చోరీలు జరుగుతున్న చోద్యం చూస్తున్న పోలీసులు, నెత్త కుప్పం గ్రామంలో నివసిస్తున్న పి. చెంగల్రాయలు ఇం టిలో 32 గ్రాముల బంగారు ఆభరణాలు చోరీకి గుర య్యాయి. పి దొరస్వామి ఇంటిలో మూడు లక్షల 45 వేల రూపాయలు నగదు చోరీ , 30వ తేదీ రాత్రి లక్ష రూ పాయలు విలువ చేసే ద్విచక్ర వాహనము చోరీ కాబడింది. ఎపి03 సీఎస్ 7857 నెంబర్ గల అపాచీ ద్విచక్ర వాహనము చోరీ కాబడిందని, బాధితులు గ్రామస్తులు పో లీసులకు పలుమార్లు ఫిర్యాదు చేసిన ఇంతవరకు ఎ లాంటి చర్యలు తీసుకోలేదని, పోలీసుల నిఘా లోపం వల్లే మా పల్లెలో దొంగతనాలు ఎక్కువయ్యాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

## వరుస చోరీలతో ప్రజలు బేంబేలు



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:**గత రెండు రోజులుగా వెదురు కుప్పం మండలంలోని పలు గ్రామాల్లో వరుస చోరీలు చోటు చేసుకోవడంతో ప్రజలు భయాందోళనలతో బేంబేలు పడుతున్నారు. మండలంలోని కలిమిచేను గ్రామానికి చెందిన 6 మంది రైతుల వ్యవసా య బోర్లకు అమర్చిన మోటారు కేబుల్ వైర్లను శనివారం రాత్రి కత్తిరించుకొని ఎత్తుకొని వెళ్ళిపోయారు. దీంతో రైతులు మోటార్ కేబుల్ చోరీకి గురి కావడంతో బోరులో ఉన్న మోటారుసైతం పైకి రాక పోవడంతో విలువైన మోటార్లు బోర్లలో ఉండి పోవడంతో ఇబ్బందులు పడుతున్నట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సుమారు 600 మీటర్లు కేబుల్ వైర్లు చోరీకి గురి కావడంతో సుమారు లక్ష రూపాయలకు పైగా నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదేవిధంగా మండలంలోని పాత గుంట గ్రామానికి చెందిన ముని కృష్ణారెడ్డి టిప్పర్ కు అమర్చిన బ్యాటరీ రెండు రోజుల క్రితం చోరీకి గురి అయింది. అదే గ్రామానికి చెందిన రాజేష్ పల్సర్ బైకు చోరీకి గురి కావడంతో బాధితులు లబోదిబోమంటున్నారు. తంగేలి మిట్ట గ్రామానికి చెందిన పలువురు రైతుల వ్యవసాయపు బోర్లు వద్ద కేబుల్ వైర్లను దొంగలు కత్తిరించుకుని వెళ్లిపోయినట్లు చెబుతున్నారు. కోమరగుంట సబ్ స్టేషన్ సమీపంలో ఉన్న రైతు పొలంలో ఫెన్సింగ్ కు అమర్చిన విలువైన కమ్మిలను కత్తిరించుకుని ఎత్తుకొని వెళ్ళిపోయారు. ఇంత జరుగుతున్నా పోలీసులు నిమ్మకు నీరు ఎత్తినట్లు ఉండడంతో పలువురు పలు రకాల అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. రాత్రులందు పోలీసులు గస్తీలు నిర్వహించడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండలంలో వరుస చోరీలు జరుగుతుండడంతో రైతులు, ప్రజలు తమ ఆస్తులను దొంగల బారి నుండి ఎలా రక్షించుకోవాలో తెలియడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా జిల్లా ఉన్నతాధికారులు వరుస చోరీలపై దృష్టిని సారించి మండలంలో దొంగలను గుర్తించి రైతుల ఆస్తు లను కాపాడాలని మండల ప్రజలు కోరుతున్నారు.



## సామాజిక మాధ్యమాలపై నిఘా : ఎస్పి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**ఎన్నికల నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో సామాజిక మాధ్యమాలపై నిపుణత కలిగిన వ్యక్తులచే ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేశామని తిరుపతి జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ పటేల్ తెలిపారు. నిరాదార సమాచారాలను వాట్సాప్, టెలిగ్రామ్, ఫేస్ బుక్, ట్విటర్ ఇన్ స్టాగ్రామ్, ఇతర గ్రూపులలో ప్రచారం అయితే గ్రూప్ అడ్మిన్ దే పూర్తి బాధ్యత అని తెలుపుతూ అసత్య ప్రచారాలు చేస్తే చట్ట ప్రకారం వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సామాజిక మాధ్యమాలలో వస్తున్న అసభ్యకర, అభ్యంతరకర, విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టింగులకు సంబంధించిన సమాచారం మీకు తెలిసిన యెడల వెంటనే పోలీసులకు, జిల్లా పోలీసు వాట్సప్ నెంబర్ 8099999977 కు సమాచారం ఇవ్వాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని జిల్లా ఎస్పీ తెలిపారు.



# హైందవ సంస్కృతిని కాపాడుకుందాం

**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం స్కంద పుష్కరణ వద్ద, రాష్ట్రీయ స్వయం సేవక్ వారి శాఖ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశం హైందవ సంస్కృతిని కాపాడడం, దేశం కోసం, మన హిందూ మతం కోసం పాటుపడడం. ఈ శాఖను ప్రతిరోజూ ఒకే ప్రదేశంలో ఒకే సమయంలో నిర్వహించాలని, తద్వారా ప్రజలలో చైతన్య వస్తుందని తెలిపారు. ఈ శాఖలో వివిధ రకాలైనటువంటి కార్యక్రమాలు జరపడం జరుగుతుంది. ప్రధానంగా వ్యాయామం, ఆటలు ఆడించడం, దేశభక్తి గీతాలు పాడడం, దేశం యొక్క పరిస్థితులను గురించి, దేశ అభివృద్ధి గురించి చర్చించడం, క్రమశిక్షణతో ఎలా ప్రవర్తించాలి అని నేర్పించడం ఇలాంటివి క్రమం తప్పకుండా జరపడం వల్ల భావితరాలకు నైతిక విలువలతో కూడి నటువంటి సిద్ధాంతపరమైన లక్షణాలతో మంచి పౌరులుగా తీర్చిదిద్దే అవకాశం ఉంది అని పేర్కొనడం జరిగింది. వర్గ, వర్ణ, లింగ, కుల, పేద ధనిక అనే విభేదాలు లేకుండా ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొనే అవకాశం ఉంది. తద్వారా మనమందరం ఒకటేనని, భరతమాత బిడ్డలమనే భావన కలిగి దేశ సమగ్ర అభివృద్ధికి, గ్రామ సామూహిక అభివృద్ధికి ఎంతో తోడుపడుతుందని తెలియజేస్తున్నది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీవేణుగోపాల్ నాయుడు ప్రాంత కార్యవాహ, చిత్తూర్ జిల్లా ప్రచారక్ శివ, కండ కార్యవాహ రోశయ్య, సహకార్యవాహ మనోహర్, శ్రీ రామిశెట్టి రాజశేఖర్, రోహిత్, కుమార్, బాలసుబ్రమణ్యం, భారీ ఎత్తున పిల్లలు, యువత, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

## వైకాపాను వీడి టీడీపీలో చేరిక

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని సి.కె.పల్లి పంచాయతీ, చిట్టత్తూరు గ్రామానికి చెందిన గోవిందయ్య, నాగరాజు, మునిచంద్ర, చెంచు నారయ్య చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఆధ్వర్యంలో పసుపు కండువాలు కప్పుకున్నారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ పులివర్తి నాని ఆయన కుటుంబ సభ్యులు గత ఐదేళ్లుగా చేస్తున్న పోరాటాలు చూసి ఆకర్షితులై పార్టీలో చేరడం జరిగిందన్నారు. పులివర్తి నాని గెలుపు కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. పార్టీలో చేరిన వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని పులివర్తి నాని మాట ఇచ్చారు.



## అమ్మవారికి బంగారు మాంగళ్యం, వెండి మెట్లు బహూకరణ

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** బోయకొండ గంగమ్మ దేవస్థానంలో అదివారం దేవస్థాన ఛైర్మన్ నాగరాజరెడ్డి ఆధ్వర్యంలో భక్తులు అధిక సంఖ్యలో వచ్చినందున వారికి ఇబ్బందులు కలుగకుండా శ్రీ అమ్మవారి దర్శనం సౌకర్యాలు కల్పించారు. మహాలక్ష్మి, సౌజన్యరెడ్డి, హైదరాబాదు వాస్తవ్యులు రూ.50వేలు విలువ చేసే బంగారు మాంగల్యం, వెండి మెట్లు, హారిక, షరాజన్, హైదరాబాదు వాస్తవ్యులు లక్షరూపాయలు విలువ చేసే నలబై స్టీలు టేబుళ్లు, వంద కుర్చీలు విరాళముగా ఇవ్వడం జరిగింది. వీరికి అమ్మవారి దర్శన భాగ్యం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి చంద్రమౌళి, అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వైకాపా వీడి టీడీపీలో చేరిన రేణిగుంట ఎంజీ రెడ్డి

- మాజీ సీఎం చంద్రబాబు సమక్షంలో పార్టీ ఖండువా కప్పుకున్న ఎంజీరెడ్డి
- బొజ్జల సుధీర్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలుపే మా లక్ష్యం
- రాబోయే రోజుల్లో రేణిగుంటలో వలసల పర్వం అధికం



**రేణిగుంట మేజర్ న్యూస్:** రేణిగుంట పట్టణంలో వైఎస్ఆర్సిపి పార్టీకి భారీ షాక్ తగిలింది. శనివారం శ్రీకాళహస్తిలో తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్న ప్రజగళం కార్యక్రమం అనంతరం టిడిపిలో భారీ చేరికలు జరిగాయి. రేణిగుంట పట్టణం చెందిన రేణిగుంట వైఎస్ఆర్సిపి పట్టణ యువత అధ్యక్షుడు, రేణిగుంట గ్రామపంచాయతీ పాలకమండలి సభ్యుడు ఎంజిరెడ్డి, శ్రీ కాళహస్తి టీడీపి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో చంద్రబాబు సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. విరుతోపాటు రేణిగుంట గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్, జ్యోతి నారాయణ, రెడ్డి అసోసియేషన్ అధ్యక్షుడు అమర్నాథ్ రెడ్డి, వేణుగోపాలపురం పల్లం శ్రీనివాసులు, కోటయ్య, కరకంబాడి మురగయ్య, తారక రామారావు నగర్ మైనార్టీ సెల్ లీడర్ బాబ్జి, నాగార్జున రెడ్డి, గుత్తివారి పల్లి ఢిల్లీ రెడ్డి పలువురు నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎంజిరెడ్డి మాట్లాడుతూ రేణిగుంట మండల వ్యాప్తంగా పట్టణ వ్యాప్తంగా ఈ వలసల పర్వం ఇంతటితో ఆగకుండా జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో లోపు వైసీపీ నుండి భారీ స్థాయిలో టీడీపీ లోకి భారీగా చేరికలు ఉంటాయని తెలిపారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో శ్రీకాళహస్తి నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ నాయకుడు బొజ్జల సుధీర్ రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తూ శ్రీ కాళహస్తి నియోజకవర్గం నుండి అసెంబ్లీకి అడిగు పెట్టేందుకు శక్తి వంచన లేకుండా పనిచేసే కృషి చేసి సుధీర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి చంద్రబాబు కీలక వ్యాక్యలు చేశారు. రేణిగుంట వైసీపీలో ఎన్నో ఏళ్లుగా కష్టపడే వారికి తగిన గుర్తింపు లేక, మసకబారిన నాయకులను కార్యకర్తలను, తెలుగుదేశం పార్టీలో తగిన గుర్తింపు గౌరవం అందిస్తుందని వేదిక మీదుగా హామీ ఇచ్చారు. అదేవిధంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం లో స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి పై ఉన్న వ్యతిరేకత వల్లే నేడు పార్టీ వీడి నేతలు టీడీపీలో చేరుతున్నారన్నారు. అదేవిధంగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో అన్ని వర్గాల వారికీ అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. నేడు రేణిగుంట నుండి సీనియర్ నాయకులు పార్టీ మారడానికి ప్రధాన కారణం రేణిగుంట మండలం వ్యాప్తంగా విచ్చలవిడిగా ఇసుక, మైనింగ్ మాఫియా, భూదందా వంటివి అధికంగా జరుగుతుందని టీడీపీ అధినేత చంద్రబాబు విమర్శించారు.

# వైకాపా అరాచక పాలన విముక్తే లక్ష్యంగా పోరాడుదాం

## చర్చ వేదికలో కూటమి నేతల నిర్ణయం



తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్: రాష్ట్రంలో వైసీపీ అరాచక పాలనను సాగనం పే దిశగా కూటమిలోని టిడిపి జనసేన బిజెపి నేతలు లక్ష్యంగా ముందుకు సాగాలని నిర్ణయించారు. ఈ మేరకు మాజీ ముఖ్యమంతి కిరణ్ కుమార్ రెడ్డి, పీలేరు ఎమ్మెల్యే అభ్యర్థి కిషోర్ కుమార్‌రెడ్డిని జనసేన, టీడీపీ, బీజేపీ తిరుపతి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అరణి శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై చర్చించారు. జిల్లాలో వైసీపీ పాలనకు సంబంధించిన పలు అంశాలు ఇరువురి మధ్య చర్చకు వచ్చాయి. రాబోవు రోజుల్లో వైసీపీ అరాచక పాలన నుంచి విముక్త ఆంధ్రప్రదేశ్ గా తీసుకువచ్చే విధంగా జనసేన బీజేపీ టీడీపీ కలిసికట్టుగా పని చేసి కూటమిని గెలిపించుకునేలాగా పలు అంశాలపైన చర్చించారు. ఈ కార్యక్రమంలో జనసేన టీడీపీ బీజేపీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# చేపల కోసం వచ్చి... తాపీగా దొంగతనం



**నాయుడుపేట మేజర్‌న్యూస్:** చేపల కోసం అత్తారింటికి వచ్చి అవి దొరక్కపోవడంతో ఒట్టి చేతులతో తిరిగి వెళ్లలేక అదే ఈరోజు అర్ధరాత్రి నాయుడుపేటలో ఓ బంగారు దుకాణం షట్టర్‌ను పగలగొట్టి 15 గ్రాముల బంగారం నగలు, 5కిలోల వెండి నగలు దోచుకెళ్లాడు. నిందితుడు చేసిన తతంగమంతా అక్కడే ఉన్న సీసీ కెమెరాల్లో రికార్డు అయ్యాయి. తక్కువ సమయంలోనే నిందితుడుని పట్టుకోవడంలో పోలీసులు అత్యంత ప్రతిభను కనబరిచారు. నాయుడుపేట అర్బన్ సీఐ శ్రీనివాసరెడ్డి, ఎస్సై గోపినాథ్ తో కలిసి ఆదివారం వివరాలు తెలియజేసారు. తిరుపతి జిల్లా కృష్ణాపురానికి చెందిన ఈటిపాకం నరేష్ మార్చ్ 17న తన అత్తగారి ఊరైన పెళ్లకూరు మండలం కలవకూరు గ్రామంలో చేపల కోసం వచ్చాడు.. అక్కడ ఆయనకు చేపలు దొరకపోవడంతో ఒట్టి చేతులతో ఇంటికి వెళ్లడం ఇష్టం లేక.. ఏదో ఒకటి పట్టుకెళ్లాలని ఉద్దేశంతో.. అదేరోజు అర్ధరాత్రి నాయుడుపేటలోని ఓ బంగారు దుకాణంలో షట్టర్ పగలగొట్టి లోపలికి ప్రవేశించి. 15 గ్రాముల బంగారు ఆరు కేజీల వెండిని తాపీగా దొంగతనం చేసి పట్టుకెళ్లాడు. తతంగామంతా సీసీ కెమెరాలలో రికార్డు అవ్వడంతో.. వేట మొదలెట్టిన నాయుడుపేట పోలీసులు తక్కువ వ్యవదిలోనే దొంగను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచారు. 6కిలోల వెండి, 15 గ్రాముల బంగారం, రూ.1000ల నగదును.. స్వాధీనపరచుకున్నారు. కేసు నమోదు చేసి నిందితుడిని కోర్టుకు హాజరు పరిచారు.

# ఎంపీటీసీ నామాలప్పను పరామర్శించిన టీడీపీ నేతలు



**కుప్పం, మేజర్‌న్యూస్:** శాంతిపురం మండలం సి బండపల్లి గ్రామానికి చెందిన టిడిపి నేత నామాలప్పను ఆదివారం కుప్పం టిడిపి నేతలు ఆసుపత్రిలో పరామర్శించారు. శాంతిపురం మండలం సి. బండపల్లి టీడీపీ ఎంపీటీసీ నామాలప్ప పై గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేయడంతో ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. నామాలప్ప మాట్లాడుతూ. శనివారం రాత్రి తిమ్మరాయస్వామి ఆలయం వద్ద నలుగురు కారును అడ్డగించి కారు అద్దాలు ధ్వంసం చేసి, దాడి చేశారని నామాలప్ప తెలిపారు. నామాలప్పను టీడీపీ నాయకులు పరామర్శించి దాడిని ఖండించారు. పోలీసులు చర్యలు తీసుకోవాలని బాధితుడు కోరుతున్నాడు.ఆదివారం టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ సురేష్ బాబు, సమన్వయ కమిటీ కార్యదర్శి చంద్రశేఖర్, డాక్టర్ వెంకటేష్, శాంతిపురం జనార్దన్ రెడ్డి, దళిత నాయకులు కన్నన్ తదితరులు పరామర్శించారు. నామాలప్పపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.

# చిల్లీస్ అంజికి రెడ్ ఎఫ్ఎం మోస్ట్ పాపులర్ బిజినెస్ బ్రిలియన్స్ రెస్టారెంట్ 2024 అవార్డు



తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్: తిరుపతి హెటల్స్ అండ్ రెస్టారెంట్స్ నగర అధ్యక్షుడు చిల్లీస్ రెస్టారెంట్స్ అండ్ హెటల్స్ అధినేత చిల్లీస్ అంజి కి తిరుపతి రెడ్ ఎఫ్ఎం యాజమాన్యం బిజినెస్ బ్రిలియన్స్ అవార్డ్స్ 2024 నందు మోస్ట్ పాపులర్ రెస్టారెంట్ ఇన్ తిరుపతి అవార్డును అందజేసింది. ఓ ప్రైవేట్ హెటల్లో జరిగిన రెడ్ ఎఫ్ఎం కార్యక్రమంలో చిల్లీస్ అంజినీ యాజమాన్యం ఘన స్వాగతం పలికి ప్రధానం చేశారు. ఈ అవార్డు రావడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేసి రెడ్ ఎఫ్ఎం యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

# యువ వ్యాపార, ప్రజా సేవా దిగ్గజాలకు రెడ్ఎఫ్ఎమ్ బిజినెస్ బ్రిలియంట్స్ అవార్డ్స్



**తిరుపతిరెవెన్యూ, మేజర్‌న్యూస్:** జిల్లా పరిధిలోని యువ వ్యాపార, ప్రజాసేవ దిగ్గజాలకు రెడ్ఎఫ్ఎమ్ బిజినెస్ బ్రిలియంట్స్ అవార్డ్స్ అందజేసింది. ఓ ప్రైవేట్ హెటల్లో జరిగిన రెడ్ ఎఫ్ఎమ్ కార్యక్రమం నిర్వహించింది. సన్‌గ్రూప్ వారి 93.5 రెడ్ఎఫ్ఎమ్ రేడియోలో వ్యాపార రంగంలో దిగ్గజ వ్యాపారవేత్తలు, యువ వ్యాపార వేత్తల ప్రోత్సాహాన్ని అందించేందుకు రెడ్ ఎఫ్ఎం యాజమాన్యం శ్రీకారం చుట్టారు. రెడ్ ఎఫ్ఎం రీజినల్ హెడ్ శ్యామ్ క్లస్టర్ హెడ్ శ్రీధర్, మనోహర్ హాస్పిటల్ డాక్టర్ రామచంద్ర వివిధ రంగాలకు సంబంధించిన అవార్డులకు బిగ్‌బాస్ ఫ్రేమ్ ఆర్జే చైతూ అధ్యక్షత వహించారు. అనంతరం ఆహుతులను సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో రెడ్ ఎఫ్ఎం జయంత్ యోగి ఆర్జీలు యువ వ్యాపారవేత్తల పాల్గొన్నారు.

# శాంతిపురంలో ఆర్మీ ర్యాలీ



**శాంతిపురం, మేజర్‌న్యూస్:** శాంతిపురంలో ఆర్మీ బలగాలతో ర్యాలీని రాళ్ల బూదుగురు ఎస్సై సుమన్ నేతృత్వంలో ఆదివారం మండల కార్యాలయం నుండి బడుమాకులపల్లి సొంత వరకు ర్యాలీ నిర్వహించారు. ప్రధాన వీధులలో సార్వత్రిక ఎన్నికలను పురస్కరించుకొని కవాతును నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎన్నికల జరగనున్న సందర్భంగా ప్రజలకు ఎన్నికలపై అవగాహన కల్పించేందుకు కేంద్ర ఆర్మీ బలగాలతో ర్యాలీని నిర్వహించామన్నారు. ప్రతి ఒక్కరూ. ఎన్నికల నిబంధనలను పాటించాల్సి ఉంటుదని, ఈ నిబంధనలో సహకరించాలని తెలియజేశారు. ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర బలగాలు, రాళ్ళబూదుగూరు పోలీసులు పరమేష్ నాగరాజు సిబ్బంది పాల్గొన్నారు.

# గడ్డివామి దగ్ధం



**కోట, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని నెల్లూరు పల్లి దళితవాడకు చెందిన రైతు రాయపు శ్రీనివాసులుకు చెందిన గడ్డివామి దగ్ధమైంది. గమనించిన స్థానికులు అగ్నిమాపక శాఖకు సమాచారం ఇవ్వగా హుటాహుటిన అగ్నిమాపక శాఖ సంఘటనా స్థలానికి వెళ్లి 4 గంటల పాటు శ్రమించి మంటలను అదుపు చేసింది. ఫైర్ సిబ్బంది సకాలంలో స్పందించడంతో భారీ ప్రాణ నష్టం ఆస్తి నష్టం నివారించగలిగారు.

# సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్నే రావాలి

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని గ్రామ పంచాయతీలలో రెండవ రోజు ఏకదాటిగా ప్రారంభమైన ప్రచారం చారాల, వెంగళపల్లి, గడ్డం వారిపల్లి, యల్లకుంట్ల, చింతమాకుల పల్లి,ఏ.కొత్తకోట, పుదిపట్ల, శెట్టిపేట, బాలసముద్రం, ఆమినిగుంట, లద్దిగంలలో అసంబ్లీ అభ్యర్థి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పార్లమెంట్ అభ్యర్థి వెంకట మిథున్ రెడ్డి లను గెలిపించాలని కోరారు. ప్రతి గ్రామపంచాయతీ గుడివద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి వైకాపా ఆద్వర్యంలో ఇంటింటి ప్రచారం ప్రారంబించారు. ఈ సందర్బముగా జడ్పిటిసి నడింపల్లి దామోధర్ రాజు మాట్లాడుతూ మన జగనన్న పాలనలో వచ్చినన్ని సంక్షేమ ఫలాలు ఎప్పుడు రాలేదని, మన కుటుంబానికి మంచి జరిగి ఉంటేనే మనం జగనన్నకు అండగా నిలబడుదాం అని , రైతుభరోసా, అమ్మ ఒడి, చేయూత, విద్యాదీవెన వంటి పథకాలు, అలాగే అవ్వతాతలకు పించను ప్రతి నెలా ఇంటివద్దకే వాలంటీర్లు తెచ్చిఇస్తున్నారని ఆయన అన్నారు. రాబోవు సార్వత్రిక ఎన్నికలలో రెండు ఓట్లను ఫ్యాను గుర్తుపై వేసి అసంబ్లీ అభ్యర్థి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని, పార్లమెంట్ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వై.కాపా మండలాధ్యక్షులు కూర



పర్తి అంజిబాబు, సచివాలయాల కన్వీనర్ రుక్మిణమ్మ , ఎంపీపీ గాజుల రామ్మూర్తి, సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్ లు, బి.సి సెల్ కన్వీనర్లు, మార్కెట్ కమిటీ మెంబర్, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# కురబల ఆత్మగౌరవ పరిరక్షణకు కృషి

## : అభినయ రెడ్డి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఆధ్యాత్మిక తిరుపతి నగరంలో కురుబల ఆరాధ్య దైవమైన భక్త కనకదాసు విగ్రహం ఏర్పాటుతో పాటు మాస్టర్ ప్లాన్ లోని ఒక రోడ్డుకు భక్త కనకదాసు మార్గంగా నామకరణం చేసి తద్వారా కురుబల ఆత్మ గౌరవ పరిరక్షణ కృషి చేస్తానని డిప్యూటీ మేయర్, తిరుపతి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్ రెడ్డి తెలిపారు. ఆదివారం నగర పరిధిలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్లో కురబల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ



కార్యక్రమానికి డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కురబ సంఘం ప్రతినిధులు తిరుపతి పరిధిలో భక్త కనకదాస భవనం నిర్మాణానికి స్థలం కేటాయించాలని, అలాగే భక్త కనకదాస విగ్రహం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. వీటిపై సానుకూలంగా స్పందించిన అభినయ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే నగరంలో ఒక రోడ్డుకు మార్గానికి నామకరణం చేశామని, నామకరణం చేసిన రోడ్డు మార్గంలో అనువైన ప్రాంతంలో భక్త కనకదాస విగ్రహం ఏర్పాటు చేస్తామన్నారు. రాబోవు ఎన్నికల్లో ఎంతో ముందు చూపుతో తిరుపతి నగరాభివృద్ధికి కష్టపడుతున్న తనను ఆదరించి గెలిపించాలని అభ్యర్థించారు. కురబ సంఘం జిల్లా యూత్ అధ్యక్షులు రూయ మల్లి మాట్లాడుతూ కురబ సంఘం ద్వారా ఇచ్చిన సమస్యలను అభినయ రెడ్డి నెరవేరుస్తారని హామీ ఇచ్చారన్నారు. రానున్న ఎన్నికల్లో కురబలు అభినయ రెడ్డికి సంపూర్ణ మద్దతుగా నిలుస్తామని ప్రకటించారు. అమతరం ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్ రెడ్డిని గజమలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కురబ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రెడ్డి కుమార్, రాష్ట్ర యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ శీను, నగర అధ్యక్షుడు హరినాథ్, వీరాంజనేయులు, రాచపల్లి రమేష్, రాజేశ్వరీ, పోతప్ప, నాగ సుబ్బయ్య, రవి, శీను, శంకరయ్య, రఘురాం, రెడ్డి శేఖర్, ఆదినారాయణ, రెడ్డప్ప పాల్గొన్నారు.

# స్వతంత్ర అభ్యర్థిగా యువ నాయకులు కందాటి రజనీకాంత్ పోటీ

**నాయుడుపేట మేజర్‌న్యూస్:** మండలంలోని మేనకూరుకు గ్రామానికి చెందిన కందాటి రజనీకాంత్ అన్ని పార్టీల రాజకీయ నాయకుల వారసులచుట్టూ తిరుగుతూ వచ్చాయని పార్టీ జెండా మోసిన కార్యకర్తలు మాత్రం పతకానికి కర్రలగా మిగిలిపోవడం తనకు నచ్చదని అందుకోసం రానున్న ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగేందుకు సిద్ధమవుతున్నానన్నారు. మేనకూరు గ్రామానికి చెందిన కందాటి రజనీకాంత్ రాజకీయాల్లో చురుగ్గా పనిచేస్తూ దివంగత మాజీ సీఎం రాజశేఖర్ రెడ్డి నాయకత్వంలో 2004 సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ సాధారణ కార్యకర్తగా ప్రారంభమై అప్పటి నుంచి నిస్వార్ధంగా అప్పటి కాంగ్రెస్ ఉన్నతికి ఎనలేని కృషి చేశారు. అంతలోనే స్వర్గీయ సీఎం రాజశేఖర్ రెడ్డి మరణంతో ఏర్పడిన రాజకీయ గందరగోళంలో కూడా వైఎస్ఆర్ కుంటుబాన్ని వదల కుండా కష్టనష్టాలలో వైఎస్ జగన్ మో హన్ రెడ్డి మద్దతుగా అడుగు అడుగునా బాటలు వేశారు. రాజశేఖర్ రెడ్డి మీద అభిమానంతో వైయస్ జగన్ యూత్ మండలధ్యకుడిగా. సేవలందిస్తూ తన స్వంత నిధులతో మేనకూరు గ్రామంలో వైఎస్ఆర్ విగ్రహన్ని కూడా ఏర్పాటు చేశారు. కొంత మంది నాయకులు తను చేసే మంచి పనులను జీర్ణించుకోలేక నాపై దాడి చేసి, కేసులు పెట్టి, రాత్రంతా పోలీస్ స్టేషన్ లో జీవితం గడిపించారు. అంతేకాకుండా అన్నీ భాదలను సైతం లెక్కచేయకుండా వైఎస్ఆర్ సిపిపై ఉన్న ప్రేమతో, గుండె ధైర్యంతో



ఎదురుకున్నారాన్నారు. పార్టీ కోసం పనిచేస్తూమేనకూరులో వైయస్సార్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి, వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చేతుల మీదగా ఓదార్పు యాత్ర సమయంలో 03-11- 2010 తేదీ నాడు విగ్ర హా ఆవిష్కరణ చేశారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అరెస్టు సమయంలో కూడా ఖండిస్తూ చేసిన నిరసనలలో లార్టీ దెబ్బలు కూడా ఎదురుకున్నారు. రాజకీ యంగా తన సొంత నిధులు లక్షలు రూపాయలు నష్టపోయిన పార్టీ మారకుండా జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యే వరకు కష్టపడ్డి పాతికేళ్లా వయ స్సులో రాజకీయ కష్ట నష్టాలను చవి చూశారు. వైఎస్ జగన్ యూత్ మండల అధ్యక్షుడుగా తను చేసిన సేవల ను గుర్తించి, వైఎస్ఆర్ పార్టీ ఏర్పడినవెంటనే నాయుడు పేట వైస్సార్సీపీ మండల ఉపాధ్యక్షుడిగా పనిచేశారు. సూళ్లూ రుపేట నియోజకవర్గం పార్టీ కమిటీ గుర్తించి సత్కరించింది. కానీ వైసీపీ బలోపేతం జరిగిన వెంటనే కొంతమంది గుత్తేదారుల కనుసన్న ల్లోకి వెళ్లింది. దీంతో కందాటి రజనీకాంత్ ను సూళ్లూరుపేట నియో జకవర్గం నుంచి వైసిపిపార్టీ నాయకత్వం దూరం పెట్టెసింది. అప్పటి నుంచి పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్న కందాటి రజనీకాంత్ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా నిలబడాలని ఆకాంక్షించి, శాసన సభ ఎన్నికల బరిలో ఉన్నట్లు....అతి త్వరలో నియోజకవర్గం లోని ఆరు మండలాల ప్రజల్లోకి వెళ్లడం జరుగుతుందని ఆయన తెలిపారు..

## విశ్రాంత ఉద్యోగులు సమస్యల పరిష్కారానికి కృషి

### - టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అన్నారు. ఆదివారం ఓటేరు గ్రామంలో విశ్రాంత ఉద్యోగుల అత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని, జనసేన ఇన్చార్జ్ దేవర మనోహర్, బిజెపి ఇన్చార్జ్ మేడసాని పురుషోత్తం నాయుడులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పులివర్తి నాని మాట్లాడుతూ పదవీ విరమణ ఉద్యోగానికి మాత్రమేనని, సమాజ హితం కోసం చేసే కార్యక్రమాలు పదవి విరమణ తర్వాతే మొదలవుతాయన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలు, ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతతను చేకూర్చుకోవాలన్నారు. విశ్రాంత ఉద్యోగులు తన గెలుపునకు సంపూర్ణ సహకారం అందించాలని పులివర్తి నాని కోరారు.

## లిటిల్ ఏంజిల్స్ లో నీట్ ఫౌండేషన్



**గూడూరు, మేజర్‌న్యూస్:** 2024-25 విద్యా సంవత్సరం నుండి 6 నుంచి 9వ తరగతి వరకు ముంబై కి చెందిన ప్రముఖ లీడ్ ఫౌండేషన్ కంపెనీ ద్వారా లిటిల్ ఏంజెల్స్ పాఠశాలలో ఐఐటి ప్రోగ్రాం ప్రారంభించడం జరుగుతుందని పాఠశాల కరస్పాండెంట్ శ్రీకాంత్ రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో సమావేశం ఏర్పాటు చేశారు. చిల్లకూరు శారదనగర్ లో ఉన్న లిటిల్ ఏంజెల్స్ పబ్లిక్ పాఠశాలలో ఆదివారం పాఠశాలలో ప్రారంభించబోతున్న ఐఐటి ప్రోగ్రాం కు సంబంధించి విద్యార్థుల తల్లిదండ్రులతో అవగాహన సమావేశ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏంజెల్స్ పబ్లిక్ స్కూల్ కరెస్పాండెంట్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ లిటిల్ ఏంజెల్స్ పాఠశాలలో 2024- 25 విద్యా సంవత్సరం నుండి ఆరవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు ముంబై కి చెందిన ప్రముఖ లీడ్ పౌండేషన్ కంపెనీ ద్వారా ఐఐటి ప్రోగ్రాం ప్రారంభించడం జరుగుతుందని, ఈ సదవకాశాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిప్రజెంట్ బాలాజీ స్టూడెంట్స్ కౌన్సిలర్ శ్రీలత, ప్రిన్సిపల్ నమశ్శివాయ, ప్రధానోపాధ్యాయులు సురేష్, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## వైకాపాకు ఓటు వేయండి.. మునిరామ్‌రెడ్డి



**దక్కిలి మేజర్ న్యూస్ :** దక్కిలిలో వైకాపాకు ఓటేయాలని నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డిని గెలిపించాలంటూ దక్కిలి గ్రామానికి చెందిన మాదిరెడ్డి ముని రామ్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ప్రచారం నిర్వహించారు. ప్రజలకు మేలు జరగాలంటే జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని, వెంకటగిరి వైకాపా అభ్యర్థిగా రామ్ కుమార్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ముని రాంరెడ్డి ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో అతని వెంట పిల్లి లక్ష్మీనారాయణ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, పోలవరం రవి, దక్కలి మురళి , దుర్గ ప్రసాద్, జెరాక్స్ రమణయ్య, గానుగ శివ, వెంకట కృష్ణారెడ్డి, పరమేశ్వరయ్య తదితరులు ఉన్నారు.

## గాయత్రికి డాక్టరేట్ ప్రదానం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఆంగ్ల విభాగం పరిశోధక విద్యార్థిని విఆర్ గాయత్రీకి డాక్టరేట్ ప్రధానం చేసింది. ఆచార్య శారద మార్గదర్శకత్వంలో 'డయాస్పోరిక్ కన్సర్న్‌స్ ఇన్ ది సెలెక్ట్ నావెల్స్ ఆఫ్ మోనిక అలీ ఎస్టడి 'అనే అంశంపై గాయత్రి పరిశోధన గ్రంథం సమర్పించినందుకు ఆమె కు డాక్టరేట్ లభించిందని వర్సిటీ డీన్ ఎగ్జామినేషన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా గాయత్రికి డాక్టర్ లభించడంపై రీసెర్చ్ విద్యా విభాగం ఆచార్యులు, విద్యార్థినిలు అభినందనలు తెలియజేశారు.

## నవోదయకు ఎంపికైన కొలమడుగు పాఠశాల విద్యార్థి



**శాంతిపురం, మేజర్‌న్యూస్:** నవోదయ పాఠశాలలో ఎంపిక కోసం కేంద్రంప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహి%శీ%చే పరీక్షలలో మండల పరిధిలోని కొలమడుగు గ్రామానికి చెందిన సి.చేతన్ గౌడ్ ఉత్తీర్ణత సాధించాడు. 2024 -2025 సంవత్సరానికి 6వ తరగతి ప్రవేశానికి నిర్వహించిన నవోదయ దేశ వ్యాప్త పరీక్షల్లో ఆ గ్రామానికి చెందిన చింతమాని చంద్రశేఖర్ రెండో కుమారుడు "చింతమాని చేతన్ గౌడ్" ఉత్తీర్ణుడైయ్యాడు.కాగా ఈ ప్రవేశ పరీక్షలో అర్హత సాధించిన చేతన్ గౌడ్ తల్లి దండ్రులు ఇరువురూ పట్ట భద్రులు,ఈ విద్యార్థి కొలమడుగు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్నాడు.ఈ సందర్భంగా ఆ విద్యార్థిని పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు, తదితరులు అభినందించారు.

### మేజర్ న్యూస్ వార్తకు స్పందన

# మన్నెమాలలో ఒక్క జ్వరం కేసు నమోదు కాలేదు

### మలేరియా జిల్లా వైద్యాధికారి రూప్ కుమార్

### - పిగిలాం నాగయ్య పెరాలసిస్ స్ట్రోక్ రావడంతో చనిపోయారు



**చిట్టమూరు మేజర్‌న్యూస్:** మండలంలోని ఈశ్వరవాక పంచాయతీ మన్నెమాల ఎస్సీ కాలనీలో జ్వరాలతో ప్రైవేటు ఆసుపత్రులకు పరుగులు పెడుతూ, మరణాలు నమోదు కావడంతో జ్వరాలతో మన్నెమాలలో మరొకరు మృతి శీర్షికన ప్రచురితమైన మేజర్ న్యూస్ కథనానికి అధికారులు స్పందించారు. ఆదివారం మలేరియా జిల్లా వైద్యాధికారి రూప్ కుమార్, వైద్యాధికారులు పలువురు గ్రామంలో పర్యటించి, పరిశీలించారు. ఈ సందర్భంగా మేజర్ న్యూస్‌తో మాట్లాడుతూ వారం రోజుల నుండి కొత్తగా ఒక్క జ్వరం కేసు కూడా నమోదు కాలేదని మలేరియా జిల్లా వైద్యాధికారి రూప్ కుమార్ స్పష్టం చేశారు. మన్నెమాలలో జ్వరాలు వ్యాపించాయని,విషయం తెలుసుకున్న స్థానిక వైద్యాధికారులు ఇంటింటి సర్వే నిర్వహించి,వైద్య శిబిరాలు,క్లోరినేషన్,బీజింగ్ చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. తాను కూడా ఇప్పటికే గ్రామంలో పర్యటించి ఇంటింటి సర్వే చేపట్టి తాగునీటి,రక్త నమూనాలు సేకరించి పరీక్షలు నిర్వహించగా ప్రమాణాలు నాణ్యతగా ఉన్నట్టు రిపోర్ట్‌లో వెల్లడైందన్నారు. జ్వరాలు ప్రబలకుండా ఇల్లు, పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, గత వారం రోజులుగా ఒక్క జ్వరం కేసు కూడా నమోదు కాలేదన్నారు. శనివారం మృతి చెందిన పిగిలాం నాగయ్య పెరాలసిస్ స్ట్రోక్ రావడంతోనే మృతి చెందినట్లు స్పష్టం చేస్తూ రిపోర్టు ఉన్నాయన్నారు. ప్రస్తుతం జ్వరాలు అదుపులో ఉన్నాయని ప్రతి ఒక్కరూ దోమతెరలు వాడాలని, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని,కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలన్నారు. ఎటువంటి ఆరోగ్య సమస్యలు ఎదురైనా ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని, డాక్టర్లు అందుబాటులో ఉంటూ, వ్యాధుల నియంత్రణ, నివారణకు మందులు పంపిణీ, చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. జ్వరాలు పూర్తిగా నియంత్రణలోకి వచ్చేంత వరకు నిత్యం ఫాగింగ్ చేయనున్నట్లు కూడా చెప్పారు. అంతకు ముందు తహసిల్దార్ శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో ఎంపీడీవో నాగరాజు, స్థానిక వైద్యాధికారిణి డాక్టర్ నిహారిక గ్రామంలో పర్యటించి స్థానికులకు భరోసా కల్పించారు. ఎవ్వరూ అధైర్య పడవద్దని, అధికారులు అందుబాటులో ఉండి, పారిశుద్ధ్య చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి కే విజయ్ కుమార్ రెడ్డి, యూనిట్ అధికారులు రామరాజు,పెంచల్ రెడ్డి, శివయ్య,ఆర్ ఐ మధులత, విఆర్ఓ వెంకటేశ్వర్లు,టెక్నికల్ అసిస్టెంట్ రామయ్య, ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# గూడూరు ప్రజల ఆశీర్వాదమే నాకు శ్రీరామరక్ష



**గూడూరు రూరల్ మేజర్‌న్యూస్:** ఎమ్మెల్సీ మేరిగా మురళీధర్ నివాసంలో ఆదివారం బూత్ కన్వీనర్ల, కార్యకర్తల, నాయకుల సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థి మేరీగ మురళి మాట్లాడుతూ ఎప్పటి నుండో పార్టీలో ఉంటూ ఎన్నో సేవలు చేసి ఉంటావు కానీ ఆ పార్టీ నిన్ను గుర్తించలేదు గుర్తించిన పార్టీని, గెలిపించనా ప్రజలని కాదని మళ్లీ అవతలకి వెళ్ళటం ఆదరించిన వాళ్ళని అవకాశం ఇచ్చిన పార్టీని కాదనటం మీకు తెలుసు. ఒక రాక్షసుడు అనుకుంటే మరొక రాక్షసుడు తోడయ్యాడు. ఎంత మంది ఎన్ని విధాలుగా ఎన్ని ప్రయత్నాలుగా ఏవిధంగా అయినా సరే ఎన్ని చేయాలనుకున్న ఎన్ని చేసినా మంచే గెలుస్తుంది. 2019లో గూడూరు నియోజకవర్గ ప్రజలు చాలా ఆప్యాయంగా నన్ను స్వాగతించారు. ఇప్పటికీ నన్ను వాళ్ళింట్లో మనిషిగా నన్ను అలాగే అభిమానిస్తారు అభిమానమే ఆశీర్వాదమై ఈరోజు నన్ను ఇంతటి గౌరవాన్ని అందజేసింది. ఇంతటి గౌరవాన్ని మీ అందరి ఆధార అభిమానులే నాకు శ్రీరామరక్షగా ఇప్పటికీ ఎప్పటికీ ఉండాలని కోరుకుంటున్నాను. రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరం రాజన్న రాజ్యం జగనన్నకే సాధ్యం అనే మాటని మాటగా కాకుండా మనమందరం కలిసి మరొక్కసారి మన జగన్మోహన్ రెడ్డిని మన స్ఫూర్తిగా ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేసుకోవాలని మీ అందరికీ తెలియజేస్తున్నాను. గూడూరు పట్టణంలో వైఎస్ఆర్సిపి చాలా నెమ్మదిగా ఉంది. సరిగ్గా లేదు. నాకు ముందుగా గూడూరు నియోజకవర్గ ప్రజల ఆశీస్సులు నాకు నిండుగా ఉంటాయి. దైవ ఆశీస్సులు నిండుగా ఉంటాయి. నేను నా ఇద్దరి బిడ్డలని టౌన్‌లో ప్రచారంలో పాల్గొనమని చెప్పటం జరిగింది. నా బిడ్డలని ప్రతి ఇంటి వెళ్లి చాలా ఆప్యాయంగా పలకరిస్తూ. ప్రతి వార్డులోనూ వాళ్ళని సంతోష కరమైన వాతావరణంతో స్వాగతిస్తుంటే ఇంతకంటే దీవెనలు మాకు ఏం కావాలి .గూడూరు ప్రజల ఆశీస్సులు ఉన్నంతకాలం నన్ను నా కుటుంబాన్ని జగన్మోహన్ రెడ్డినీ ఏ శక్తులు కూడా ఏమి చేయలేవు. గూడూరు ప్రజలు చూపించిన అభిమాన ఆప్యాయతలే ఈరోజు నాకు దక్కిన ఈ గౌరవం. మీ రుణం ఎన్నటికీ తీర్చుకోలేనిది మనస్ఫూర్తిగా ప్రతి ఒక్కరిని పేరు పేరునా ప్రార్థిస్తున్నాను. రానున్న ఎన్నికల్లో మన గూడూరుని జగన్ మోహన్ రెడ్డికి గుర్తుండిపోయేలాగా బహుమతిగా అందచేయాలని ఆ బాధ్యత మనందరి మీద ఉంది. ఈ కార్యక్రమానికి పట్టణ అధ్యక్షులు బొమ్మిడి, శ్రీనివాసులు .గూడూర్ మండల అధ్యక్షులు మల్లు విజయకుమార్ రెడ్డి, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు నాసిన నాగుల గౌడ్ ,గూడూరు కోఆర్డినేటర్ రాఘవరెడ్డి, మైనార్టీ నాయకులు నజీర్ బాషా, బీసీ సెల్ కార్యదర్శి బట్టా గోపి యాదవ్, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు దగ్గులు సురేంద్రబాబు, మాజీ కౌన్సిలర్ బిక్కు భాయ్, వైయస్సార్ సిపి నాయకులు దాసరి వెంకటేశ్వర్లు యాదవ్, జమ్మల వాసు, అశోక్ రెడ్డి, సురేష్ రెడ్డి, మల్లిగౌడ్, గూడూరు వైఎస్ఆర్సిపి మీడియా కన్వీనర్ సుశాంత్, భూషణ్, దుగ్గిన వినోద్ కుమార్. వైఎస్సార్సీపీ పార్టీ అభిమానులు నాయకులు కార్యకర్తలు మహిళ నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక మానవ సేవే రంజాన్

**గూడూరు, మేజర్‌న్యూస్:** ఆధ్యాత్మికత మానవసేవే రంజాన్ మాస ప్రాముఖ్యత అని లయన్ షేక్ రియాజ్ అహ్మద్ తెలిపారు. రంజాన్ నెల పేదల మాసమని ప్రతి ముస్లిం ఆధ్యాత్మిక తో పాటు పేదలకు సేవ చేయడం రంజాన్ మాస విశిష్టతని తెలుపుచూ గూడూరు దర్గా వీధిలోని వారి స్వగృహమునందు వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం సోదరులతో కలిసి చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ప్రతి ఏటా రంజాన్ మాసంలో నిర్వహించే సేవా కార్యక్రమంలో భాగంగా ఈరోజు చీరల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగినదని ఈ సేవా కార్యక్రమాల్ని ఇలాగే కొనసాగించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి సోదరులు షేక్ ఇలియాస్ అహ్మద్ మరియు దర్గా కమిటీ అధ్యక్షులు షేక్ రియాజ్ అహ్మద్ దర్గా ముజావర్ మగ్దూం మొహద్దీన్ షేక్ నూర్ అహ్మద్ షేక్ సహనవాజ్ షేక్ చాంద్ భాషా షేక్ రబ్బాని తదితరులు పాల్గొని వందమందికి కాటన్ చీరలు పంపిణీ చేశారు.





### శ్రీవారి దర్శించుకున్న
## హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖేందర్ సింగ్ సుక్కు

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారిని హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖేందర్ సింగ్ సుక్కు దర్శించుకున్నారు. ఆదివారం ఉదయం కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.

### ఓటరు గుర్తింపు కార్డు లేని వారు
# ప్రత్యామ్నాయ ఫోటో గుర్తింపు కార్డు వినియోగించుకోవాలి
### జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్



**చిత్తూరు కలెక్టర్ వైజర్ న్యూస్:** సార్వత్రిక ఎన్నికలు 2024లో ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రానికి వచ్చిన సమయంలో ఓటర్లు ఓటరు గుర్తింపు కార్డులను చూపించి తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ఎస్. షన్మోహన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎపిక్ కార్డు లేని వారు ప్రత్యామ్నాయంగా ఫోటో గుర్తింపు కార్డులను చూపించి ఓటు వేయవచ్చన్నారు. ఎలక్షన్ కమీషన్ 1993 ఆగస్టు 28వతేదీన ఎలక్టర్ల ఫోటో ఐడెంటిటీ కార్డ్ ఎలక్టర్లందరికీ జారీ చేయాలని నిర్దేశిస్తూ ఆదేశాలు ఇవ్వబడినది. ఎన్నికల కమీషన్ ఉత్తర్వుల ప్రకారం దేశంలోని దాదాపు 100 శాతం ఓటర్లకు ఎలక్టర్ల ఫోటో గుర్తింపు కార్డులు జారీ చేయడం జరిగిందన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎపిక్ జారీ చేయబడిన ఓటర్లు తమ ఓటు వేసే ముందు తమ గుర్తింపు కోసం ఎపిక్ ని పోలింగ్ కేంద్రాలలో చూపించి ఓటు వేయాలన్నారు. ఎపిక్ లభ్యంగా లేని ఓటర్లు ఈ క్రింది ప్రత్యామ్నాయ ఫోటో గుర్తింపు పత్రాలలో ఒకదానిని చూపించి వారి ఓటు హక్కును వినియోగించుకోవచ్చన్నారు. ఏ గుర్తింపు కార్డులు చూపించి ఓటు హక్కు వినియోగించుకోవచ్చంటే ఆధార్ కార్డ్, జాబ్ కార్డ్, బ్యాంక్, పోస్టాఫీసు జారీ చేసిన ఫోటోతో కూడిన పాస్‌బుక్‌లు, కార్మిక మంత్రిత్వ శాఖ పథకం కింద జారీ చేయబడిన ఆరోగ్య బీమా స్మార్ట్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డ్, ఎన్ఆర్ఐ కింద ఆర్‌జిఐ జారీ చేసిన స్మార్ట్ కార్డ్, భారతీయ పాస్‌పోర్ట్, ఫోటోతో కూడిన పెన్షన్ డాక్యుమెంట్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం, పీఎస్‌యూలు, పబ్లిక్ లిమిటెడ్ కంపెనీల ద్వారా ఉద్యోగులకు జారీ చేయబడిన ఫోటోతో కూడిన సేవా గుర్తింపు కార్డులు, ఎంపీ, ఎమ్మెల్యే ఎమ్మెల్సీలకు జారీ చేయబడిన అధికారిక గుర్తింపు కార్డులు, ప్రత్యేక వైకల్యం ఐడి కార్డ్, సామాజిక న్యాయం అండ్ సాధికారత, భారత ప్రభుత్వం జారీ చేసినదై ఉండాలి. పైన పేర్కొన్న 12 రకాల గుర్తింపు కార్డులను ఓటర్లు పోలింగ్ కేంద్రాలలో చూపించి ఓటు హక్కును వినియోగించుకోవచ్చని జిల్లా కలెక్టర్ సూచించారు. ఎన్నికల కమీషన్ కల్పించిన ఈ అవకాశాన్ని ఓటర్లంతా అవగాహన కలిగి ఉండి సద్వినియోగం చేసుకోవాలన్నారు.

### రోడ్డు దాటడానికి
# తంటాలు పడ్డ ఒంటరి ఏనుగు
### - సెల్ఫీలు తీసుకున్న ప్రయాణికులు

**పలమనేరు మేజర్‌న్యూస్:** పట్టణ సమీపంలోని గంటావూరు వద్ద శనివారం రాత్రి 10 గంటల ప్రాంతంలో ఒంటరి ఏనుగు రోడ్డు దాటడానికి తంటాలు పడింది. అటుగా వెళుతున్న వాహనదారులు ఏనుగును రోడ్డు దాటడానికి ప్రయత్నిస్తుంటే సెల్ఫీలు వీడియోలు తీశారు. చిత్తూరు నుండి పలమనేరు పలమనేరు నుండి వెళ్లే వాహనాలు తాకిడి ఎక్కువగా ఉండడంతో ఏనుగు ఇటువైపు వెళ్లాలో తెలియక అటవీ ప్రాంతంలోకి వెళ్ళింది. ఏనుగు రోడ్డుపై ఉన్నంతసేపు అటవీ అధికారులు గాని అటువైపు రాలేదనివిమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఏది ఏమైనాప్పటికీ ఎండలు తీవ్రత ఎక్కువగా ఉండటం వలన ఏనుగులు ఆహారం కోసం సుదీర్ఘ ప్రయాణాలు చేస్తుంటాయి. వాటి ఆహారం ఎక్కడపుష్కలంగా లభిస్తుందో అలాంటి ప్రాంతంనుఎంచుకుంటాయి. వాటిని సంరక్షించవలసిన బాధ్యత కూడా అటవీ శాఖ అధికారులపై ఉన్నది. వాటిని రక్షించేందుకు ట్రాకర్స్ వారిని ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. వారు సకాలంలో స్పందించి ఉంటే ఏనుగులను రోడ్డు వైపు రాకు కుండా టపాసులు పేల్చి అటవీ ప్రాంతంలోకి వెళ్లేటట్లు వారు చూసుకుంటారు. అటవీ ప్రాంతంలో కూడా నీరు లేకపోవడం వలన మేత కోసం పట్టణాల సమీపం ప్రాంతానికి వచ్చి వెళుతుంటాయి. రైతులు పండించిన పంటలను కూడాతినేసివెళుతుంటాయి.ఇదేవిధంగా గతంలో రోడ్డు దాటుతున్న సమయంలో ఒకటెంపు ఢీకొనడంతో మూడు ఏనుగులు మృతి చెందిన సంఘటన కూడా ఉధితమే వీటిని రక్షించేందుకు ప్రభుత్వం నిధులు కూడా తెచ్చిస్తుంది. ఏనుగుల వారి నుండి పంట పొలాల వద్ద కాపలాగా ఉంటున్న రైతులు చంపేసిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి.



# ఆర్కాట్ రాకతో అరణిలో ప్రభంజనం...

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** బలిజసేన వ్యవస్థాపకులు ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ జనసేన పార్టీలో చేరడంతో తిరుపతి ఉమ్మడి బిజెపి, టిడిపి, జనసేనల పొత్తు కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి అరణికి శ్రీనివాసులు గెలుపు ఓ ప్రభంజనంలా మారింది. ఆదివారం తిరుపతిలోని ఓ ప్రైవేటు హోటల్లో ఆంధ్రప్రదేశ్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, బలిజ సేన ప్రధాన నేతలైన ఆర్కాట్ కృష్ణ ప్రసాద్, బెల్లంకొండ సురేష్ జనసేన పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ పార్టీ కండువాను వేసి సాధారణంగా ఆహ్వానించగా వారితోపాటు సుమారు 200 మంది ఆర్కాట్ అనుచరులకు జనసేన కండువా కప్పించారు. గాజు గ్లాసు గుర్తును నియోజకవర్గంలో ప్రజలందరికీ గుర్తుండేలా జనసేన పార్టీ గెలుపుకు సహకరించేలా బలిజ సేన పనిచేస్తుందని ఆరణికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నగర అధ్యక్షులు రాజారెడ్డి, నగర ఉపాధ్యక్షురాలు మలిశెట్టి లక్ష్మి, జనసేనలో చేరిన నాయకులు రాఘవ రెడ్డి, విక్రమన్, సాయి కుమార్, వినయ్, మస్తానయ్య, గోపినాథ్, బాసికర్ల రఘు, వంశీ, సుమతి, శ్వేతా, శాంతి పాల్గొన్నారు.



జనసేన కండువా కప్పుకున్న ఆర్కాట్ కృష్ణప్రసాద్

# జిల్లాలో 11 మంది వలంటీర్ల తొలగింపు
### - వలంటీర్లకు అందించిన
### హ్యాండ్ హెల్డ్ పరికరాలు కలెక్టరేట్‌లో అందజేయాలి
### - కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.జి. లక్ష్మీ శ

**తిరుపతి, మేజర్‌న్యూస్:** భారత ఎన్నికల సంఘం, ఆం.ప్ర రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, ఆంధ్రప్రదేశ్ గ్రామ, వార్డు సచివాలయ సంచాలకులు వారి ఆదేశాల నేపథ్యంలో తిరుపతి జిల్లాలోని అందరు మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమీషనర్లు వారి పరిధిలోని గ్రామ/ వార్డు సచివాలయాలలోని వాలంటీర్లకు అందించబడిన హ్యాండ్ హెల్డ్ పరికరాలు (మొబైల్/ట్యాబ్/ఇతరములు) ఎన్నికల ప్రవర్తనా నియమావళి వ్యవధి ముగిసే వరకు జిల్లా ఎన్నికల అధికారి/ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జమ చేయవలసినదిగా తిరుపతి కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి డా.జి.లక్ష్మీ శ ఆదివారం మీడియాకు తెలిపారు. సంబంధిత అధికారులు అనంతరం చర్యలు తీసుకోవాలని సూచించారు. తిరుపతి జిల్లాలో ఎంసిసి కోడ్ అమలులో ఉన్నప్పటినుండి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అతిక్రమించినందుకు గాను 11 మంది వలంటీర్లను, ఇందులో ఏర్పేడు -4 నారాయణవనం - 3, రేణిగుంట - 1, పుత్తూరు -1, బి.ఎన్ కండ్రిగ -2 తొలగించినట్లు కలెక్టర్ తెలిపారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## మైనారిటీ యువకులు మాజీ మంత్రి సమక్షంలో చేరిక



**పలమనేరు మార్చి 31 ( సూర్య మేజర్ న్యూస్):** తెలుగుదేశం పార్టీ కార్యాలయ ంలో మాజీ మంత్రి సమక్షంలో జనసేన పార్టీలో చేరిన మైనారిటీ యువకులు ఈ సందర్భంగా జనసేన కండువాలు వేసి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు దిలీప్,చందు, నాగరాజు,రమేష్, ఆయాజ్,అస్లాం, షణ్ముగం,సాంబా,లోకనాథ్ లతో పాటు టీడీపీ నాయకులు ఆర్.వి బాలాజీ, ఆర్ బి సి కుట్టి, ఖాజా పీర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు. పార్టీలో చేరిన వారిలో గంగవరం మండలానికి చెందిన సాదిక్ భాషా, షబ్బీర్, అలీమ్, అబ్జల్, అసిఫ్, అల్లాబక్షు, నూర్ మహమ్మద్, ఆరీ ఫ్, యాసీన్, జర్ఫీన్, అమన్, నూర్ భా ష, ఇమ్రాన్, పీర్ భాష, సాదిక్, మైను ద్దీన్, సక్లైన్, అలిన్, ఆదిల్, బాసీమ్, ఫ రూక్ తదితరులు జనసేన, టిడిపి పార్టీలో చేరిన వారిలో ఉన్నారు.

## మేము సిద్ధం! మా బూత్ సిద్ధం!!"

**పలమనేరు మేజర్ న్యూస్:**రూరల్ మ ండలంలోని సముద్రపల్లి పంచాయతీ బూత్ కమిటీ సభ్యులందరితో పలమనేరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వెంకటే గౌడ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ... వైయ స్ ఆర్ కాంగ్రెస్ పార్టీని మళ్ళీ అధికార ంలోకి తీసుకువచ్చేందుకు ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయవలసిన తరుణం ఆసన్నమైందని తెలియజేశారు.మళ్లీ ప్రజా సంక్షేమ పాలన,అభివృద్ధి కొనసాగాలంటే రాబోవు సార్వత్రిక ఎన్నికలలో పార్టీ శ్రేణు లంతా సిద్ధంగా ఉండాలని..గ్రామ, బూత్ పరిధిలో ప్రతి గడపకు వెళ్లి రాష్ట్ర ప్రభు త్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమ ంలో రూరల్ కన్వీనర్ బాలాజీ నాయుడు, జడ్పీటిసి మల్లికా రంగనాథం, గజేంద్ర,జగన్మోహన్ రెడ్డి, గ్రామ నాయకులు,బూత్ కమిటీ కన్వీనర్లు, స భ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొ న్నారు.

# ప్రజల అదృష్టం మేరకే రాజీనామా చేస్తున్న : అన్నా రామకృష్ణ యాదవ్



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ ...**మా కుటుంబానికి జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ రాజీనామాకు సిద్ధపడ్డానని, ఇన్నేళ్లు నా వెంట నడిచిన జీవకోన ప్రజలను నా రాజీనామాకు మద్దతు ఇవ్వాల్సిందిగా కోరారని అన్న రామకృష్ణ యాదవ్ తెలిపారు. ఆదివారం నగర పరిధిలోని జీవకోనలో స్థానిక ప్రజలతో కలిసి భవిష్యత్తు కార్యచరణ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నా రామకృష్ణ యాదవ్ మాట్లాడుతూ గడిచిన ఏళ్లుగా జీవకోన ప్రాంతం పంచాయతీగా ఉన్నప్పటినుండి ఇక్కడి ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందించడంలో అన్నా కుటుంబం ఎల్లప్పుడూ ముందుండి పోరాడిందన్నారు. అన్నా కుటుంబాన్ని వాడుకొని గద్దెనెక్కిన వ్యక్తి అన్నా రామచంద్ర యాదవ్ కుమార్తెకు తిరుపతి మేయర్ పదవి ఇస్తానని మాట ఇచ్చి తప్పడమే కాకుండా నేడు యాదవ సామాజిక వర్గానికి చెందిన వారితో లేనిపోని మాటలు అనిపిస్తూ రాజకీయాలు చేయడం శోచనీయమన్నారు. అన్నా రామచంద్రయ్య యాదవ్ తో పాటు తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని 48, 49 డివిజన్ల కార్పొరేటర్లు అన్నా సంధ్యా యాదవ్, అనిత యాదవ్ లు ఇప్పటికే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామాలు చేశారన్నారు. తాను కూడా ప్రజల మద్దతు కోరి తన రాజీనామా అంశాన్ని ప్రజలకు తెలియజేశానన్నారు. జీవకోన ప్రజలందరూ తన రాజీనామాకు మద్దతు తెలిపారన్నారు. సోమవారం మీడియా ముఖంగా వందల మంది వైసీపీకి రాజీనామా చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అన్నా రామచంద్ర యాదవ్, రమణ యాదవ్, చిరంజీవి, దిలీప్, వెంకటేష్, మహేష్, బలరాం యాదవ్ పాల్గొన్నారు.

# కేజ్రీవాల్ అరెస్టుకు నిరసనగా ఆప్ నేతలు వినూత్న నిరసన



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ ...**అరవింద్ కేజ్రీవాల్ అక్రమ అరెస్ట్ కు నల్ల బ్యాడ్జీలు ధరించి, చేతులకు సంకెళ్లు కట్టుకొని ఆమ్ పార్టీ నేతలు ఆదివారం పాత మున్సిపల్ ఆఫీస్ వద్ద వినూత్న నిరసన చేపట్టారు. ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు తిరుపతి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఇండియా కూటమి భాగస్వామ్యులైన సి.పి.ఐ,సి.పి.యం, కాంగ్రెస్ పార్టీలతో కలిసి నిరసన చేశారు.ఢిల్లీలో రామ్ లీలా మైదానంలో అక్రమ అరెస్టులు నిరసనకు సంఘీభావంగా వినూత్న రీతిలో కళ్లకు నల్ల గుడ్డ కట్టుకొని చేతులకు సంకెళ్లు వేసుకొని నిరసన కార్యక్రమం చేపట్టారు. కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ప్రతిపక్షాలపై అక్రమ కేసులు బనాయిస్తూ జైలు పాలు చేయడాన్ని వ్యతిరేకిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అరవింద్ కేజ్రీవాల్ అక్రమ అరెస్టు దేశవ్యాప్తంగా విపక్షాల ఐక్యత చాటుకున్నదన్నారు. జరగనున్న సార్వత్రిక పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలలో ఎన్డీఏ కూటమి చిత్తచిత్తుగా ఇండియా కూటమి చేతిలో ఊడిపోవడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. తక్షణమే ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ విడుదల చేయాలని, ఎన్నికల ప్రచారంలో భాగస్వాములు చేయాలని ఎన్నికల కమిషన్ ను కోరారు. ఈ కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు నీరుగట్టు నగేష్, అసెంబ్లీ ఇన్చార్జి బొంతల రాజేష్ రాయల్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట చలపతి, రాష్ట్ర కార్యదర్శి కల్లూరి బాలసుబ్రమణ్యం, కోడివాక చందు, సి.పి.ఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజ్, సుబ్రహ్మణ్యం, మాధవ కృష్ణ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పి.సి.సి ఉపాధ్యక్షులు రాంభూపాల్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి మాగాటి గోపాల్ రెడ్డి , రాష్ట్ర ఓబీసీ వర్కింగ్ చైర్మన్ డాక్టర్ మురళీమోహన్ యాదవ్, పి సిద్దయ్య, గోపి గౌడ్ పాల్గొన్నారు.

# చంద్రబాబు సమక్షంలో వైసీపీ నాయకులు టీడీపీలో చేరిక



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**శ్రీకాళహస్తి నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో వైసీపీ ప్రజాపతినిధులు, నాయకులు ఆదివారం తెలుగుదేశం పార్టీలో చేరారు, పార్టీలో చేరిన వారు జయకృష్ణ యాదవ్, మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్ యాదవ్, ల్యాంకో మోహన్ నాయుడు, వేంకటాద్రి యాదవ్, భూపతి యాదవ్, ప్రసాద్ యాదవ్, మురళి, వెంకటేష్ గౌడ్, జగదీశ్ గౌడ్, కొబాకు ఎంపీటీసీ గౌరమ్మ, చెల్లూరు ఎంపీటీసీ రాధమ్మ, చెల్లూరు సర్పంచ్ జనార్ధన్, రజక ప్రెసిడెంట్ మురళి, మాజీ కౌన్సిలర్ మల్లికార్జున, సురేష్, ముని కుమార్, మద్దు మణి, రవి, చంద్రరాజు, ఆటో గోపి,ఎంపీటీసీ చంద్ర, రాజా రెడ్డి, అంకయ్య, కృష్ణయ్య, శ్రీను, పుటం రాజా, మధు, లెన్నిన్, సాయి, జ్యోతి నారాయణ, రాజేష్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, పల్లం శ్రీనివాసులు, కోటయ్య, మురగయ్య,బాబ్జి, ఢిల్లీ రెడ్డి, హరి రెడ్డి, గురవయ్య యాదవ్ వారి మిత్రబృందం 200 మంది తెలుగుదేశం పార్టీలో చేరినట్టు తెలిపారు.

## మోహిత్ ను ఆదరించండి..

### 'మీతోనే.. మీ మోహిత్' కార్యక్రమంలో చెవిరెడ్డి లక్ష్మీ



**చంద్రగిరి, మేజర్ న్యూస్ ..**"చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని మీ బిడ్డగా ఆదరించండి.. మే 13న జరిగే ఎన్నికల్లో చంద్రగిరి ఎమ్మెల్యేగా గెలిపించండి.. మీ అందరికీ అందుబాటులో ఉంటాడు.. ఐదేళ్లుగా జరిగిన అభివృద్ధిని యధావిధిగా కొనసాగించడానికి మోహిత్ కు ఒక్క అవకాశం ఇవ్వండి.. అంటూ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ విజ్ఞప్తి చేశారు." తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట పంచాయతీ పరిధిలో "మీతోనే మీ మోహిత్ " కార్యక్రమాన్ని చెవిరెడ్డి లక్ష్మీ ఆదివారం నిర్వహించారు. ఆమెకు స్థానికులు అపూర్వ స్వాగతం పలికి ప్రతి ఇంటా హారతి పట్టి ఆత్మీయతను పంచారు. గత ఐదేళ్లుగా జగనన్న పాలనలో లబ్ధి పొందిన ప్రతి ఒక్కరూ మే 13న జరిగే పోలింగ్ లో ఫ్యాను గుర్తుపై ఓటు వేసి కృతజ్ఞత చూపించాలని విజ్ఞప్తి చేశారు. చంద్రగిరి ఎమ్మెల్యేగా చెవిరెడ్డి గత పదేళ్లుగా చేసిన మేలును గుర్తు చేస్తూ ఆయన బిడ్డను గెలిపించాలని కోరారు. చంద్రగిరి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా పల్లెల్లో అభివృద్ధి పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధి యదా విధిగా కొనసాగాలంటే మోహిత్ కు ఒక్క అవకాశం ఇవ్వాలన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సీపీ లోకి.. టీడీపీ సీనియర్ నాయకుడు చుక్కాలింగం



**చంద్రగిరి, మేజర్ న్యూస్ ...** పాకాల మండలం కే.వడ్డేపల్లికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు బి.చుక్కాలింగం వైఎస్ఆర్సీపీ కండువా కప్పుకున్నారు. ఆదివారం తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పార్టీ కండువా కప్పి సాదర స్వాగతం పలికారు. ప్రజల కోసం నిస్వార్ధంగా పనిచేస్తున్న నిజమైన ప్రజా నాయకుడు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అని కొనియాడారు. మును ఎన్నడూ లేని విధంగా సీఎం జగన్మోహన్ రెడ్డి పాలనలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని తెలియజేశారు. ప్రజలకు మరింత మంచి, మెరుగైన పాలన కోసం సీఎం జగన్ ఆధ్వర్యంలోని వైఎస్ఆర్సీపీ ని, ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని తప్పక గెలిపించుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ నంగా నరేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి మత్తులో... యువకుడి పై దాడి



**నాయుడు పేట మేజర్ న్యూస్ ...** గ్రద్దగుంటకు చెందిన ఓ యువకుడు పై.. విన్నమాల కు చెందిన మరో యువకుడు గంజాయి మత్తులో ఒకరిపై ఒకరు దాడి చేసుకుని.. బ్లేడుతో మెడభాగం గొంతు భాగాల్లో విచక్షణారహితంగా దాడి చేశాడు.. ఘటనా స్థలంలోనే ఉన్న కొంత మంది అడ్డుకోవడంతో.. ప్రాణాపాయమే తప్పింది...బీడీ కాలనీని ఆనుకొని ఉన్న... ఏటిగట్టు వద్ద ఉన్న ముళ్లపొదల్లో. గంజాయిని పీల్చే బ్యాచ్.. వారి కార్యకలాపాలు సాగిస్తున్నారంటూ స్థానికులు చెబుతున్నారు. ఇక్కడికి వచ్చి గంజాయి. వాడుతున్నారని స్థానికులు చెబుతున్నారు... గంజాయి మత్తులో ఒకరిపై ఒక దాడి చేసుకోవడం ఇక్కడ సర్వసాధారణం అని కూడా వారు చెప్తున్నారు.గంజాయి అరికట్టే దిశగా పోలీసులు అడుగులు వేయాలని. గంజాయి మహమ్మారి నుండి యువతను కాపాడాలని నాయుడుపేట ప్రజలు కోరుకుంటున్నారు...



# తూర్పుకనుపూరు ముత్యాలమ్మ జాతర కు భారీ ఏర్పాట్లు

**భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని విధాలా చర్యలు తీసుకుంటున్నాం :- ముత్యాలమ్మ దేవస్థానం ఈ.వో నవీన్ కుమార్**

**చిల్లకూరు మేజర్ న్యూస్:**చిల్లకూరు మండలం,తూర్పుకనుపూరులో వేలసియున్న శ్రీ ముత్యాలమ్మ జాతర కు భారీ ఏర్పాట్లు పూర్తి చేశారు.మంగళవారం నుండి ప్రారంభం కానున్న జాతరకు లక్షలాదిగా తరాలిరానున్న భక్తులతో సందడిగా మారనుంది.తూర్పుక నుపూరులోని ముత్యాలమ్మ ఆలయ అనుబంధంగా వెలసిన పోలేరమ్మ జాతరను ప్రతి ఏటా ఉగాదికి ముందు వచ్చే మంగళవారం నుంచి శుక్రవారం వరకు నాలుగు రోజుల పాటు నిర్వహించడం ఆనవాయితీ.దీనిని ముత్యాలమ్మ జాతర అని పిలుస్తారు.ఈ జాతరకు ఎంతో ప్రత్యేకత నెలకొంది.ఈ నేపథ్యంలో జాతర రోజున అమ్మవారికి మొక్కులు చెల్లించేందుకు కర్ణాటక, తమిళనాడు,తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రాంతాల్లోని వివిధ జిల్లాలకు చెందిన భక్తులు సుమారు 5 లక్షల వరకు తరలివస్తారు. ఏప్రిల్ 2వ తేదిన పోలేరమ్మ అమ్మవారి నిలుపు తో జాతర ప్రారంభం అయి 5వ తేదిన పోలేరమ్మ ను వెళ్లనంపు ఉత్సవంతో తూర్పుకనుపూరు ముత్యాలమ్మ జాతర ముగుస్తుంది.జాతరకు సంబందించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని,భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని విధాలా చర్యలు తీసుకుంటున్నామని ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తూర్పుకనుపూరు ముత్యాలమ్మ దేవస్థానం ఈవో నవీన్ కుమార్ వెల్లడించారు.



## తిరుమల శ్రీవారి సేవలో పారిజాత పర్వం మువీ టీమ్

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారిని పారిజాత పర్వం మువీ టీమ్ దర్శించుకున్నారు. ఆదివారం ఉదయం విఐపి విరామ సమయంలో నటులు చైతన్య రావు, శ్రద్ధా దాస్, హర్షలు స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండలంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా%ౌ%.ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. ఈ చిత్రం ఏప్రిల్ 19న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుందని వారు తెలిపారు.తిరుమల శ్రీవారి బ్లెషింగ్స్ కోసం వచ్చామని చెప్పారు. శ్రీవారి ఆశీశ్సులతో చిత్రం మంచి హిట్ అవ్వాలని చిత్ర బృందం ఆకాంక్షించారు.

## బాలికలకు నోట్ బుక్స్ ఛార్ట్స్ పంపిణీ

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** రూరల్ ఆక్షన్ సంస్థ ఆధ్వర్యంలో ఓటిఎఫ్ వారి సౌజన్యంతో ఆదివారం ఆముదాల పంచాయతీ పరిధిలోని బాలికలకు నోట్బుక్స్ చాట్స్ పంపిణీ చేసినట్లు ఆ సంస్థ సెక్రటరీ పి చిట్టిబాబు తెలిపారు. ఈ సందర్భంగా చిట్టిబాబు మాట్లాడుతూ నేటి బాలికలే రేపటి పౌరులు అన్నారు. బాలికల చదువు ఇంటికి వెలుగు అని తెలిపారు. బాలికలు చదువుకుంటే వారి కుటుంబం ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా ఎదుగుతుందని స్పష్టం చేశారు. ప్రతి మహిళ ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలని తెలియజేశారు.

## కేఎం పురం పంచాయతీలో బాబు షూరిటీ భవిష్యత్

**కార్వేటినగరం మేజర్ న్యూస్:** కార్వేటి నగరం మండలం కే యం పురం పంచాయతీలో బూత్ నెంబర్ 16లో బాబు షూరిటీ భవిష్యత్ కార్యక్రమాన్ని మాజీ సర్పంచ్ సోమశేఖర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు చేపడుతున్న సంక్షేమ పథకాలు సూపర్ సిక్స్ ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ థామస్, పార్లమెంట్ సభ్యులు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.



## అమ్మవారి ప్రతిష్టతో ప్రారంభమైన కందూరు గంగ జాతర

**సోమల,మేజర్ న్యూస్:** మండలంలోని మేజర్ పంచాయతీ కేంద్రమైన కందూరు గ్రామంలో ఆదివారం సాయంత్రం గ్రామ చావిడి వద్ద గంగమ్మ వారి విగ్రహ ప్రతిష్టతో గ్రామంలో గంగ జాతర వేడుకలు ఘనంగా ప్రారంభం అయ్యాయి. గత ఆదివారం అమ్మవారి గంగ జాతర నిర్వహణకు గ్రామ పెద్దలు గ్రామ చావిడి వద్ద సమావేశమై చాటింపు వేయించారు. అటు పిమ్మట కందూరు గ్రామ పరిసర ప్రాంతాలలో దున్నపోతును, చల్ల కడవలను మేళతాళాలతో వారం రోజులపాటు ఊరేగింపు నిర్వహించారు. ఆదివారం గ్రామం మొత్తం విద్యుత్ దీపాలతో అలంకరణ చేశారు. అమ్మవారి మట్టి విగ్రహాన్ని తయారుచేసి ప్రత్యేక పూజలు జంతు బలులను నిర్వహించి రాత్రి గ్రామ చావిడి వద్ద ఏర్పాటు చేసిన చలువ పందిరి కింద ప్రతిష్టించారు. సోమవారం అమ్మవారికి పొంగళ్ళు నిర్వహించి జంతు బలులను కావించి జాతరను ఘనంగా జరుపుకోవడం జరుగుతుందని గ్రామ పెద్దలు తెలిపారు.



## వైసీపీలోకి భారీగా చేరికలు

**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం మండలం, చందం పంచాయతీకి చెందిన 25 కుటుంబాలు ఆదివారం వైసీపీలో చేరారు.వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాల ద్వారా తమ కుటుంబాలకు మేలు జరిగిందని అందువల్లే టిడిపిని వీడి వైసీపీలో చేరుతున్నట్లు వారు తెలిపారు.వైసీపీలో చేరిన వారికి చిత్తూరు ఎమ్మెల్సీ భరత్ మండల పార్టీ అధ్యక్షులు మురుగేష్, పార్టీ కండువాతో స్వాగతం పలికారు.



## ఎంపీటీసీ నామాలప్పపై దాడిని ఖండించిన చంద్రబాబు

**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం నియోజకవర్గం, శాంతిపురం మండలం, సి.బండపల్లి ఎంపీటీసీ నామాలప్పై జరిగిన దాడిని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఖండించారు.శాంతి భద్రతలు దెబ్బతినే విధంగా వైసీపీ అల్లరి మూకలు ప్రవర్తిస్తే ఊరుకునేది లేదన్నారు.ఇదే తంతు కొనసాగితే ఎన్నికల తర్వాత కుప్పం ప్రజలు వైసీపీ గూండాలను తరిమేస్తారని హెచ్చరించారు. నామాలప్పపై దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను చంద్రబాబు కోరారు. ముగ్గురు తనపై దాడికి పాల్పడ్డారని బాధితుడు నామాలప్ప చెబుతున్నా... ఒక్కరినే పోలీసులు గుర్తించడం సమంజసం కాదన్నారు. దాడికి పాల్పడిన వాలంటీర్‌తో పాటు మిగతా వారిపైనా కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలన్నారు. పార్టీ అండగా ఉంటుందని నామాలప్పకు చంద్రబాబు భరోసా ఇచ్చారు.



## ప్రజల ఆరోగ్యమే మా లక్ష్యం

**చంద్రగిరి, మేజర్ న్యూస్:** ప్రజల ఆరోగ్యమే తమ హాస్పటల్ లక్ష్యమని శ్రీబాలాజీ మెడికల్ కాలేజ్,హాస్పిటల్, పరశోదన కేంద్రం మెడికల్ డైరెక్టర్ ప్రణీత్ రెడ్డి అన్నారు.ఆదివారం చంద్రగిరి మండలం పనపాకం పంచాయతీ అరిగిలవారిపల్లెలో శ్రీ బాలాజీ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్ రీసెర్చ్ సెంటర్ వారి ఆధ్వర్యంలో అరిగిలవారిపల్లెలో మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంపులో పంచాయతీలోని చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద ప్రజలు ఎత్తున పాల్గొన్నారు. వివిధ ఆరోగ్య సమస్యల ద్వారా అనేకమంది వైద్య సేవలు ఉపయోగించుకోవడంతోపాటు సుమారు40 మందికి వివిధ రకాల టెస్టులు నిర్వహించేందుకు సోమవారం కాలేజీ బస్సు వస్తుందని అందులో వస్తే వీరందరికీ ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత సేవలను అందిస్తామన్నారు. ఇందులో ఎవరైనా ఆసుపత్రిలో అడ్మిట్ కావాల్సిందే ఆరోగ్యశ్రీ ద్వారా చేర్చుకుంటామన్నారు.టెస్టులను సైతం ఉచితముగానే నిర్వహిస్తామన్నారు.మీ గ్రామంలో ఎవరికైనా ఆరోగ్య సమస్యలు ఉంటే తమ ఆసుపత్రికి 24 గంటలు అందుబాటులో ఉంటుందని తీసుకురావచ్చుఅన్నారు.అందరికీ ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత వైద్య సేవలను,వైద్య పరీక్షలు చేస్తామన్నారు. ఉచిత మెడికల్ క్యాంపులో బిపి,షుగర్,వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను,టానిక్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో డా.లహరి, స్థానికులు బొజ్జ వెంకటరత్నం, దలవాయి మణి యాదవ్,పానేటి చెంగల్రాయులు, నాగభూషణం, శ్రీ బాలాజీ మెడికల్ కాలేజ్,హాస్పిటల్, పరిశోధన సిబ్బంది పాల్గొన్నారు.



## టీడీపీలో చేరికకు ఆత్మీయ సమావేశం

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా పనిచేయడానికి, చంద్రబాబు ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్ పట్ల ఆకర్షితులై టీడీపీలో చేరడానికి వెదురుకుప్పం మండలం చవటగుంట గ్రామానికి చెందిన విశ్రాంత ఆర్మీ ఉద్యోగి బండి పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం వెదురుకుప్పంలో యువత సమావేశమ య్యారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక వెదురుకుప్పం మండలాన్ని తిరుపతి జిల్లాలో చేర్చాలని కోరారు. జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో గంగాధరనెల్లూరు అసెంబ్లీ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ వీఎం థామస్, చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గ టీడీపీ ఎంపీ అభ్యర్థి దగ్గుమళ్ల ప్రసాదరావు విజయానికి సైనికుల వలె పని చేస్తామన్నారు. వెదురుకుప్పం మండలంలోని కన్నికాపురం, మాంబేడు, వెదురుకుప్పం, పచ్చికాపల్లం ప్రాంతాల్లో ఉన్న యువత సమాశమయ్యారు. టీఎన్ ఎస్ఎఫ్ వెదురుకుప్పం మండల అధ్యక్షులు బండి ఢిల్లీ ప్రసాద్ రెడ్డి, యువత సమావేశంలో పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పరమేశ్వర్ రెడ్డి

## అజాతశత్రువు వాకాడు ఎంపీడీఓ గోపీనాథ్

**వాకాడు మేజర్ న్యూస్ :** ఉద్యోగ బాధ్యతలతో పాటు సమాజ మెలకువలతో మెలగడం కూడా ఆయనకు ఆయనే సాటి ఒదిగి ఎదిగిన అజాతశత్రువుగా తోట గోపీనాథ్ పేరు గడించాడు. తోట గోపీనాథ్ ఎంపీడీవో గా వాకాడు లో పదవి బాధ్యతలు చేపట్టి ఐదు సంవత్సరాలు కావస్తుంది. ఆదివారం పదవి విరమణ చేశారు ఎంపీడీవో తోట గోపీనాథ్. నాయుడుపేట మండలం తుమ్మూరు గ్రామము లో జన్మించారు, పాఠశాలలో జూనియర్ అసిస్టెంట్‌గా నుండి ఎంపీడీవో గా రిటైర్డ్ కాబోతున్న ఎంపీడీవో గోపీనాథ్ పలువరు శుభాకాంక్షలు తెలియజేశారు, వాకాడు ఎంపీడీవోగా చేపట్టి నాటి నుండి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల్లో పూర్తిస్థాయిలో అమలు చేయడంలో వాకాడు మండలమును ప్రథమ స్థానంలో ఉంచిన ఘనత ఎంపీడీవో గోపీనాథ్ దక్కుతుంది, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అనేక అవార్డులు అందుకున్నారు. ఉద్యోగపరంగా స్పైడర్ మాన్ గా, పని రాక్షసుడుగా గుర్తింపు పొందారు.



# ఏపీజేఎఫ్ ఉమ్మడి జిల్లాల నూతన కమిటీ ఎన్నిక

**ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడిగా డి అప్పి రెడ్డి యాదవ్ ...ప్రధాన కార్యదర్శిగా ఎస్ లక్ష్మీపతి...కార్యదర్శిగా ఇ రూప్ సుందర్ నాయుడు ... కోశాధికారిగా ఎం పార్థసారథి (బుజ్జి)...ఏకగ్రీవ ఎన్నిక పలువురు ప్రశంసలు**

**చౌడేపల్లి(మేజర్ న్యూస్)..** మండలం లోని దిగువపల్లి పంచాయతీలో వెలసియున్న శ్రీ బోయకొ ండ గంగమ్మ అమ్మవారి ఆలయం సమీపమున ఏర్పాటుచేసిన ఏపీ జె ఎఫ్ సర్వసభ్య సమావేశం లో ఉమ్మడి జిల్లాల ఏపీజేఎఫ్ నూతన కమిటీ అధ్యక్ష కార్యదర్శులతో పాటు కోశాధికారి మరియు వర్గ సభ్యులను ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర నా యకులు మద్దినేని హరిబాబు అధ్యక్షతన మరియు అంతర్జాతీయ బుద్ధిష్ట్ విశ్వవిద్యాలయం త్రిపుర వైస్ చాన్సిలర్ తిరుపతి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం మాజీ సామాజికవేత్త డాక్టర్ నరసింహ రాజు ఎన్నికల అధికారులుగా వ్యవహరించి వారి సమక్షం లో ఈ నూతన కమిటీ ఎన్నిక జరిగింది ఎన్నిక పట్ల పలువురు ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడు తూపాత్రికేయల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నట్లు ఏపీ జేయఫ్ రాష్ట్ర నాయకులు మద్దినేని హరిబాబు అన్నా రు. ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ ఫోరం ఉమ్మడి జిల్లాల కార్యవర్గాన్ని ఏకగ్రీ వంగా ఎన్నుకో వడం జరిగింది అన్నారు అధ్యక్షుడిగా పుంగనూరుకు చెందిన డి అప్పిరె డ్డి యాదవ్ , ప్రధాన కార్యదర్శిగా కుప్పం కు చెందిన ఎస్ లక్ష్మీపతి , కార్యదర్శిగా రూ పసుందర నాయుడు, కోశాధికారిగా ఎం పార్థసారథి (బు జ్జి)లను నూతనంగా ఎన్ను కోవడం జరిగి ఒదన్నారు వీరితోపాటు కార్మిక సభ్యులను ఎన్నుకో వడం జరిగింది ఎంపికైన జిల్లా కమిటీని పలువురు ప్రము ఖులు అభి నందించారు. నూతన కమిటీకి ఘనంగా సన్మానం చేసి మెమెంటోలు అందించారు. అనంతరం వైస్ ఛాన్సర్ నరసింహారాజు మాట్లా డుతూ పాత్రికే యులు సమాజంలోని అవినీతిని బా హ్య ప్రపంచానికి చెప్పటంలో చేస్తున్న కృషి ఎంతో గొప్పదన్నారు.చెట్లు ప్రాణకోటికి నీడనిస్తే పాత్రికే యులు సమాజ శ్రేయస్సుకు నిరంతరం కష్టపడుతున్నారని తెలిపారు. హరిబాబు మాట్లాడుతూ



ప్రజాసేవ చేయటంలో ఆం ధ్రప్రదేశ్ జర్నలిస్టుల ఫోరం అన్నివేళలా ముందుం టుందని తెలియజేశారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో అదే విధంగా జర్నలిస్టులకు జరుగుతున్న అన్యా యాలను ఎత్తిచూపటంలో తనదైన శైలిలో ఏపీజేఎఫ్ ముందుకు సాగుతున్నట్లు వివారించారు. రానున్న సంవత్సరంలో వీలైనంత ఎక్కువ మందికి అక్రిడిటేషన్లు ఇప్పించే బాధ్యత ఏపీజేఎఫ్ తీసుకుంటుందన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాకు ఎంపికైన ఏపీజేఎఫ్ నూతన కమి టీ అన్ని ప్రాంతాలలో పర్యటించి ఫోరం ను బలో ఎతం చేయడానికి కృషి చేయాలని కోరారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని అన్ని నియోజకవర్గాలకు ఏపీజే ఎఫ్ లో సముచితస్థానం కల్పించే దిశగా అడుగులు వేయాలని కోరారు. పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసిన అనంతరం నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్స వంతో బాధ్యతలు చేపట్టనున్నట్లు తెలియజేశారు. ఈ సమావేశంలో ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి ఏపీజేఎఫ్ సభ్యులు పాల్గొని తమ అభిప్రాయాలను,సూచనలను సభ ముందు వెల్లడించారు.

## కిడ్నాప్ తో కూడిన కామెడీ డ్రామా చిత్రమే పారిజాత పర్వం : చిత్రం యూనిట్ వెల్లడి



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ ...**ఈ చిత్రం కామెడీతో కూడిన కిడ్నాప్ డ్రామా కుటుంబ కథా చిత్రమే పారిజాత పర్వమనిఆ చిత్రం హీరోలు చైతన్య వైవాహర్ష తెలిపారు. పారిజాత పర్వం చిత్రం విడుదల నేపథ్యంలో శ్రీవారికి దర్శనానికి విచ్చేసిన చిత్ర యూనిట్ ఆదివారం ఓ ప్రైవేట్ హెటల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చిత్ర విశేషాలను వెల్లడించారు. ఈ చిత్ర దర్శకుడు సంతోష్ కుంభంపాటి సినిమాను నడిపించిన విధానం ప్రధానమైనదని కొనియాడారు. క్రైమ్, కామెడీ, కిడ్నాప్ కలగలిసిన సినిమాలు వచ్చి చాలా కాలం అయిందన్నారు. ఏప్రిల్ 19న రిలీజ్ కానున్న తమ చిత్రం మల్టీ స్టారర్ మూవీని తలపిస్తుందని, ప్రేక్షకుల మనసులను దోచుకుంటుందన్నారు. ఇలాంటి కథ వచ్చి చాల సంవత్సరాలు గడిచింది. ఈ సినిమాని డైరెక్టర్ చాల బాగా తీశారని తెలిపారు. సినిమా తీసేంత సేపు నవ్వుకుంటూనే ఉన్నాఅని పేర్కొన్నారు.విలన్ గా హీరో కమెడియన్ సునీల్ నటించిన ఈ సినిమా మొత్తం ట్రిస్టులతో కూడిన సీన్లతో అందరిని ఈనెల 19వ తేదీన చిత్రం విడుదలవుతుందని ప్రజలందరూ తిలకించి ఆనందపరుతులై ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు.



**టిఎన్ఎస్ఎఫ్ మాజీ తెదేపా అధ్యక్షుడు శ్రీధర్ చౌదరి వైసీపీలో చేరిక**

**పలమనేరు మేజర్‌న్యూస్...** పలమనేరు నియోజక వర్గ మాజీ తేదేపా టి ఎన్ ఎస్ ఎఫ్ అధ్యక్షుడైన శ్రీధర్ చౌదరి గారికి కండువా కప్పి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన పలమనేరు నియో జకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ వెంకటేగౌడ సమక్షంలో చేరడం జరిగింది.కండువా వేసిఆహ్వానించారు .సీ ఎం జగన్మోహన్ రెడ్డి పరిపాలన మెచ్చి నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేయడానికి తన వంతు కృషి చేస్తానని శ్రీధర్ చౌదరితెలియజే శారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ముండేశ్వరి మండి సుధా,ఏఎంసీ చైర్మన్ హేమంత్ కుమార్ రెడ్డి,కౌన్సిలర్ క్యూ డి ఎస్ రాజేష్, హేమంత్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సీపీ లోకి.. టీడీపీ సీనియర్ నాయకుడు చుక్కాలింగం

**చంద్రగిరి, మేజర్ న్యూస్:** పాకాల మండలం కే.వడ్డేపల్లికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు బి.చుక్కాలింగం వైఎస్ఆర్సీపీ కండువా కప్పుకున్నారు. ఆదివారం తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పార్టీ కండువా కప్పి సాదర స్వాగతం పలికారు. ప్రజల కోసం నిస్వార్థంగా పనిచేస్తున్న నిజమైన ప్రజా నాయకుడు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అని కొనియాడారు. మునుపెన్నడూ లేని విధంగా సీఎం జగన్మోహన్ రెడ్డి పాలనలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని తెలియజేశారు. ప్రజలకు మరింత మంచి, మెరుగైన పాలన కోసం సీఎం జగన్ ఆధ్వర్యంలోని వైఎస్ఆర్సీపీ ని, ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని తప్పక గెలిపించుకుంతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ నంగా నరేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పేద ప్రజలకు అన్నదానం

**పలమనేరు మేజర్ న్యూస్:** పట్టణ సమీపంలోని సిల్క్ ఫామ్ వద్ద నివాసముంటున్న వృద్ధులకు పేద ప్రజలకు భోజనాన్ని పలమనేరు పట్టణానికి చెందిన సేవా కార్యకర్త మధుమోహన్ రావుతెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎండలు తీవ్రత అధికంగా ఉన్న అందువలన వారి నివాసాల వద్దకు వెళ్లి భోజనం అందించడం జరిగిందన్నారు. తాను ఇంకను సేవ చేయాలనేసంకల్పం తనలో ఉందన్నారు. పేద ప్రజలు ఎవరు కూడా ఆకలితో ఉండకూడదనే ఉద్దేశంతోనే ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపడుతున్నానన్నారు.

# వైసీపీలోకి వలసల ప్రవాహం

**పెళ్లకూరు మేజర్ న్యూస్ :** మండలంలో వైసీపీ పార్టీ లోకి వలసలు ప్రవాహం%ఝుం%, ఎక్కువ అయ్యింది. గత పదిరోజుల నుండి మండలంలోని అన్ని పంచాయతీలోని తెలుగుదేశం పార్టీ నాయకులు వైసీపీ లోకి భారీ ఎత్తున చేరారు.ఇందులో భాగంగా అదివారం నాడు చిల్లకూరు లోని ఉమ్మడి నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని శిరసనంబేడు,పునబాక, అర్ధమాల, పాలచ్చూరు పంచాయతీలోని టీడీపి నాయకులు వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు.ఈ సందర్బంగా ఎన్.డి.సి.బి చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి ఈ ఐదేళ్ల పాలనలో ప్రజలకు ఎంతో మేలు చేసారాని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు పోలంరెడ్డి శేఖర్ రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు నన్నం ప్రిస్కిల్లా,వైసీపీ వైద్య విభాగ ప్రధాన కార్యదదర్శి పాలూరు మహేందర్ రెడ్డి,యువజన విభాగ అధ్యక్షులు ఓడూరు వినోద్ రెడ్డి,జేసీస్ కన్వీనర్ రఘునాయుడు,నాయకులు మోహన్ రెడ్డి, పివి రమణ రెడ్డి, ఎల్లు మోహన్, అట్ల కృష్ణయ్య, సాగి జితేంద్ర, బండి బాలు, కన్నలి బాలాజీ,నియోజకవర్గ సోషల్ మీడియా కో కన్వీనర్ ఇలుపూరి నాగరాజు, మండల సోషల్ మీడియా కన్వీనర్ వంశీ,తదితరులు పాల్గొన్నారు.

## వాకాడులో వైకాపా మండల స్థాయి ఆత్మీయ సమ్మేళనం

**వాకాడు మేజర్ న్యూస్:** వాకాడు లోని నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి సేవా క్షేత్రం ఆవరణములోసోమవారం ఉదయం 9 గంటలకు వాకాడు మండలం లోని వైకాపా నాయకులు, కార్యకర్తలు ఆత్మీయ సమ్మేళనం జరగనున్నది.ఈ కార్యక్రమానికి తిరుపతి జిల్లా వైకాపా అధ్యక్షుడు వెంకటగిరి నియోజకవర్గ వైకాపా అభ్యర్థి, రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ చైర్మన్ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి,తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి, ఎం ఎల్ సి, గూడూరు వైకాపా అభ్యర్థి మేరిగ మురళీధర్ సమావేశానికి హాజరవుతారు . ఈ సమావేశం ను సీనియర్ రాజకీయ నాయకుడు, వాకాడు సొసైటీ చైర్మన్ కొడవలూరు దామోదర్ రెడ్డి పర్యవేక్షణలో జరగనున్నది. సమావేశానికి మండల పరిధిలోని వైకాపా నాయకులు,కార్యకర్తలు తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన విజ్ఞప్తి చేస్తున్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన వేమారెడ్డి

**కోట, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని గూడలి లో శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద ఆదివారం వైసీపీ నాయకులు వేమారెడ్డి షనీల్ కుమార్ రెడ్డి చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా షనీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకొని జనతా క్లినిక్ డాక్టర్ జగదీష్ సౌజన్యంతో కూలింగ్ ఫ్రిజ్ తో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఏప్రిల్ 2 నుంచి కనుపూర్ జాతర మహోత్సవం, చలివేంద్రం ఏర్పాటుకు సహకారం అందించిన జనతా హాస్పిటల్ యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గూడలి ఉపసర్పంచ్ పల్లె మల్లు విజయసారథి రెడ్డి, సునీల్ రెడ్డి యూత్ అధ్యక్షులు అములూరు నాగార్జున, పల్లోలు రాజయ్య , పల్లోలు బుల్లయ్య, గుంటి రాఘవ ,తదితరులు పాల్గొన్నారు.

# అమరనాథ రెడ్డిని గెలిపించుకుందాం



**పలమనేరు మేజర్ న్యూస్:**నాయకులు ఎవరు వ్యక్తిగతంగా ఏమి ఆశించక ఈ ధఫా జరగనున్న ఎన్నికల్లో మాజీ మంత్రి అమరనాథ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకోవలసిన అవసరం ఉందని హైకోర్టు ప్రముఖ న్యాయవాది గంగయ్య నాయుడు పేర్కొన్నారు. పలమనేరు మున్సిపల్ పరిధిలోని గొబ్బిళ్ళ కోటూరులోని వారి స్వగృహంలో మాజీ మంత్రి అమర్నాథరెడ్డితో పాటు టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా ఆయన్ను సాయంత్రం కలిశారు. ఈ సందర్భంగా ఆయన నాయకులుతో పాటు గ్రామస్తులును దేశించి మాట్లాడారు... అభివృద్ధి ఆకాంక్షిస్తూ అమర్నాథ్ రెడ్డిని ఈసారి గెలిపించుకోవలసిన అవసరం ఉందని, అత్యధిక మెజారిటీతో గెలిపించుకున్నప్పుడే ప్రజలకు అవసరమైన పనులను చేసుకునేందుకు వీలుంటుంది అన్నారు. కాబట్టి ఇతర నేతల కంటే ఎక్కువ మెజారిటీ ఇక్కడ వచ్చేలా ప్రతి ఒక్కరూ పని చేయాలని ఆయన కోరారు. ఎన్నికలకు వారం రోజులు ముందు తాను కూడా విచ్చేసి ఎన్నికలకు సహకరిస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు సుబ్రహ్మణ్యం గౌడ్, కృష్ణమూర్తి గౌడ్, సుబ్బ నాగయ్య,సోమశేఖర్, కోటేశ్వర్, రమేష్, బాలాజీ, సుబ్రమణ్యం, మంజునాథ్, దైవప్రసాద్, గణేష్,ముని రాజా,పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ భరతయ్య.. తుడా ఛైర్మెన్ సమక్షంలో వైఎస్ఆర్సీపీలో చేరిక



**చంద్రగిరి, మేజర్ న్యూస్ :** యర్రావారిపాలెం మండలం బోడేవాండ్లపల్లి మాజీ సర్పంచ్ భరతయ్య వైఎస్ఆర్సీపీ కండువా కప్పుకున్నారు. ఆదివారం తుమ్మల గుంట నివాసం వద్ద తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సమక్షంలో వైఎస్ ఆర్సీపీ లో చేరారు. కాంగ్రెస్ పార్టీలో కొనసాగిన భరతయ్య నేడు వైఎస్ఆర్సీపీ సిద్ధాంతాలు మెచ్చి, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రజా సేవకు ఆకర్షితుల య్యానని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అఖండ మెజారిటీ తో గెలుస్తారని, ప్రజలు కూడా తమ విలువైన ఓటు హక్కుతో విజయం చేకూరుస్తారని వెల్లడించారు.